రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

# కమ్మ కార్పోరేషన్ ఏర్పాటు హర్షనీయం

## కమ్మ సేవా సమితి నాయకులు

**షాద్‌నగర్, మార్చి 15, (ప్రభాతవార్త) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమ్మ కార్పోరేషన్‌ను ఏర్పాటు చేస్తూ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేయడం హర్షనీయమని కమ్మ సేవా సమితి షాద్‌నగర్ అధ్యక్షుడు పాతూరి వెంకట్‌రావు, కార్యదర్శి పినపాక ప్రభాకర్‌లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కార్పోరేషన్ ఏర్పాటు చేయడం ద్వారా చాలా మంది బీద వారికి, ఇబ్బందులు పడుతున్నవారికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు కమ్మ సేవా సమితి తరుపున ప్రత్యేక ధన్యావాదాలు తెలియజేస్తున్నామని వారు అన్నారు. కమ్మవారి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు, కమ్మ వారి సేవా సంఘాల సమైక్య రాష్ట్ర అధ్యక్షుడు అరేకపూడి గాంధీకి, మాజీ మంత్రి మండవ వెంకటేశ్వరావుకు, రాజ్యసభ సభ్యులు రేణుకచౌదరిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలి : చంద్రారెడ్డి



హాల్ టిక్కెట్లను అందజేస్తున్న దృశ్యం

**కీసర, మార్చి15, ప్రభాతవార్త:** విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా పరిషత్ పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులు 182 మం దికి హాల్ టిక్కెట్లు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ రాజేంద్రకుమార్, ప్రధానోపాధ్యాయులు తిరుపతిరెడ్డి, ఉపాధ్యాయులు ప్రమీల, వనజ తదితరులు పాల్గొన్నారు.



మొక్కలను పరిశీలిస్తున్న ఎంపిడివో నరసింహులు, ఎంపివో షఫీ ఉల్లాఖాన్

# నర్సరీల నిర్వహణలో నిర్లక్ష్యంవహిస్తే చర్యలు తప్పవు

**దారూర్, మార్చి 15, ప్రభాతవార్త** గ్రామాల్లోని ఏర్పాటు చేసిన నర్సరీల నిర్వహణపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మండల అభివృద్ధి అధికారి నర్సింహులు మండల పంచాయతీ అధికారి షఫీఉల్లాఖాన్ పేర్కొన్నారు. శుక్రవారం నర్సరీలో ఎండుతున్న మొక్కలు నీరుగారుతున్న లక్ష్యం అనే శీర్షికన ప్రచురితమైన వార్తకు స్పందించిన అధికారులు ధారూర్ స్టేషన్ గ్రామానికి వెళ్లి నర్సరీలో మొక్కలను పరిశీలించి వాటి సంరక్షణ కోసం ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నర్సరీలో పెంచుతున్న మొక్కలను సంరక్షిచాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. వేసవి నేపథ్యంలో నర్సరీలో ఏర్పాటు చేసిన మొక్కల సంరక్షణకు సకాలంలో నీరునీడా కల్పించి ప్రతి మొక్కను సంరక్షించాలని అన్నారు. ప్రధాన రహ దారుల్లో రోడ్డుకు ఇరువైపుల నాటిన మొక్కలను ట్యాంకర్ల ద్వారా నీటిని అందించి నాటిన ప్రతి ఒక్కరు సంరక్షించాలని సిబ్బందికి సూచించారు. స్థానికంగా ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకువచ్చి వాటిని పరిష్కరించి మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. వాళ్లతోపాటు పంచాయతీ కార్యదర్శి రాజేష్ టెక్నికల్ అసిస్టెంట్ వినయ్ ఉన్నారు.

**వార్తకు స్పందన**

# మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు ఈశ్వర్‌గౌడ్



శామీర్‌పేట సమీపంలోని మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను కలిసిన బిజెపి రాష్ట్ర నాయకులు కె.ఈశ్వర్‌గౌడ్ నాయకులు

**శామీర్‌పేట, మార్చి 15, ప్రభాతవార్త**

మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను బిజెపి రాష్ట్ర నాయకులు కె.ఈశ్వర్‌గౌడ్ మర్యాద పూర్వకంగ కలిసి ఈటలను సన్మానించి అభినందనలు తెలియజేశారు. శుక్రవారం శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీకి చెందిన బిజెపి నాయకులతో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు కె.ఈశ్వర్‌గౌడ్ ఈటలను కలిసి అభినందనలు తెలియజేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నుంచి బిజెపి విజయం సాధిస్తుందని, ఉద్యమ స్ఫూర్తితో సమయ స్ఫూర్తితో ముందుకు రాణిస్తారని కె.ఈశ్వర్‌గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో ఉద్యమంలో సమయస్ఫూర్తితో సమన్వయంతో ఉంటూ బడుగు, బలహీనవర్గాల మచ్చలేని నాయకులుగా రాణించారని కె.ఈశ్వర్‌గౌడ్ అన్నారు. మల్కాజ్‌గిరి అతిపెద్ద నియోజకవర్గం అని ఈటల రాజేందర్ ప్రతి ఒక్కరు ఆదరిస్తున్నారని ఈశ్వర్‌గౌడ్ అన్నారు. ఆయనతో పాటు పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# సేంద్రియ ఎరువుతో అధిక దిగుబడులు

**కీసర, మార్చి15, ప్రభాతవార్త:** సేంద్రియ ఎరువుతో అధిక దిగుబడులు పొందవచ్చని రాజేంద్రనగర్ ఏడిఏలు ఆదిలక్ష్మీ, దివ్యజ్యోతి అన్నారు. శుక్రవారం యాద్గార్‌పల్లి రైతువేదిక రైతుశిక్షణ కేంద్రంలో రైతులకు సేంద్రీయ ఎరువుల గురించి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ సేంద్రీయ వ్యవసాయంను తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు ఎలా పొందవచ్చు అని తెలియజేశారు. సేంద్రీయ వ్యవసాయం గురించి వివరిస్తూ ఆవు పేడ సిలంద్ర నాశిని అని తెలియజేశారు. ఆవు మూత్రం యొక్క ఔషద గుణాల గురించి వివరించారు. వేస్ట్ డికంపోజర్ తయారి విధానం 200 లీటర్ల నీటిలో 2 కిలోల బెల్లం కలిపి వారం రోజులు పెట్టడం ద్వారా దీనిని తయారు చేయవచ్చని అని వివరించారు. దీనిని 1:3 నిష్పత్తిలో నీటిలో కలిపి చల్లుకొవచ్చని వివరించారు. గార్బేజ్ ఎంజ్యేమ్‌ను 1:3:10 భాగాలలో బెల్లం వంట ఇంటి చెత్త, నీళ్ల లకిపి తయారు చేసుకోవచ్చని అన్నారు. దీనిని 500 లీటర్ల 1 లీటర పంట పోలాలలో చల్లుకోవచ్చని వివరించారు. 100 లీటర్ల నీళ్లలో 1 లీటరు కిటక నాశినిగా పని చేస్తుందన్నారు. వర్మి కంపోస్టు తయారీ విధానం గురించి రైతులకు తెలియజేశారు. పచ్చి రొట్టే ఎరువులో వేసుకోవడం వల్ల భూసారాన్ని కాపడవచ్చని అన్నారు. వర్మి కంపోస్టు తక్కువ ఖర్చుతో సులువుగా తయారీ విధానం గురించి తెలియజేశారు. ఎఫ్‌టిసి ఏఓ హిమబింధు మాట్లాడుతూ కాండం తొలుచుపురుగు నివారణ కొరకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరించారు. పంట మార్పిడి, సరైన సమయంలో వరి నాటు వేయడం వలన కిటకాలను నివారించవచ్చని అన్నారు. పంట కోత తర్వాత మడిని నీళ్లలో నింపి మురగబెట్టి దున్నడం వల్ల చీడపీడలు నివారించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ వందన, రైతులు తదితరులు పాల్గొన్నారు.



రైతులకు సేంద్రియ ఎరువుల గురించి వివరిస్తున్న ఏడిఏలు ఆదిలక్ష్మీ, దివ్యజ్యోతి

# పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర

## జిల్లా కలెక్టర్ సి.నారాయన్‌రెడ్డి



మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మార్చి 15, ప్రభాతవార్త:** రానున్న పార్లమెంటు ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులదే కీలక పాత్ర అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి సి.నారాయన్‌రెడ్డి అన్నారు. ఎన్నికల నిర్వహణకై నియమించిన నోడల్ అధికారులతో శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోఎస్‌పి.అడిషనల్ ఎస్‌సి, అదనపు కలెక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సి.నారాయన్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో నోడల్‌అధికారులందరు వారికి కేటాయించిన అంశాలపై పూర్తిగా అవగాహన కలిగియుండి ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పార్లమెంటు ఎన్నికలువిజయవంతంగా నిర్వహించాలని అన్నారు. అన్ని విషయాలపై నోడల్ టీములకు శిక్షణ కార్యాక్రమాలు ఏర్పాటు చేయాలని శిక్షణ నోడల్ అధికారికిఆదేశించారు. మొదటి ర్యాండైజేషన్ తర్వాత పిఓ, ఎపిఓలకు సైతం శిక్షణ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల సామాగ్రికి సంబంధించి ఎప్పటికప్పుడు రాష్ట్ర స్థాయి నోడల్ అధికారులతో సంప్రదింపులు చేస్తు సామాగ్రిలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని ఎన్నికల మెటిరియల్‌మేనెజ్‌మెంట్ అధికారి, డిడబ్లుఓకు ఆదేశించారు. రవాణలో బాగంగా అవసరమైన వాహనాలు ఏర్పాటు, అంతరాష్ట్ర సరిహద్దులలో జిల్లా సరిహద్దు చెక్‌పోస్టులలో సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఇందులో పోలీస్, ఆర్‌డిఓ, ఆర్‌టిసి, ఎక్సైజ్ ఉద్యోగులకు నియమించాలని సూచించారు. ఎన్నికలకుసంబందించిన అన్ని రకాల యాప్‌లతో పాటు ఎంసిఎంసిసి విజిల్‌పై కంప్యుటరైజేషన్ ఆన్‌లైన్ శిక్షణ ఇవ్వాలని నోడల్ అధికారికి ఆదేశించారు. అంతరాష్ట్ర సరిహద్దుల వద్ద చెక్‌పొస్టుల ఏర్పాటు సెక్టోరల్ అధికారుల నియామకం తదితర విషయాలపై దృష్టి సారించాలని ఎస్‌పి కోటిరెడ్డితోకోరారు. బ్యాలెట్ పెపర్ల ముద్రణ, పోస్టల్ బ్యాలెట్ వీటి అన్నిటిపై సంబందిత అధికారులతో చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికల నియమావళిఅమల్లోకి వచ్చిన వెంటనే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24 గంటలు, 42 గంటలు, 72 గంటల్లో తీసుకోవలసిన చర్యలపై ఎన్నికల నియమావళినోడల్ అధికారికి ఆదేశించారు. ఎన్నికల సందర్భంగా వచ్చె పిర్యాదులకు తక్షణమే స్పందించి పరిష్కరించాలని సంబందిత అధికారులకు ఆదేశించారు. జిల్లా ఎస్‌పి కోటిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో ఉండె చెక్‌పోస్టుల దగ్గర సీసీ కేమేరాలు ఏర్పాటు, ఎన్నికల ప్రవర్తన నియమావళి అమల్లోకి వచ్చినవెంటనే ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు 24 గంటలు, 42 గంటలు, 72 గంటల్లో తీసుకోవలసిన చర్యలపై ముందుకు సాగాలని, పోలీసుసిబ్బంది విధి నిర్వహణలో ఎలాంటి పోరపాట్లు జరగకుండా చూడాలని, ఎన్నికల నియమ నిబంధనలపై పూర్తి అవగాహన కలిగియుండాలనిపోలీస్ సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యు అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యానాయక్, డిఎస్‌పి తాండూరు ఆర్‌డిఓ శ్రీనివాసులునోడల్ అధికారులు తహసిల్దార్లు, సంబందిత అధికారులు పాల్గొన్నారు.

# సి సెక్షన్లు తగ్గించండి.. నార్మల్ డెలివరీలు పెంచండి

## జిల్లా కలెక్టర్ కె.శశాంక



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ కె.శశాంక, పాల్గొన్న వైద్యులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి హైదారాబాద్, మార్చి 15 ప్రభాతవార్త :** ప్రైవేటు ఆసుపత్రులలో సి సెక్షన్‌లు తగ్గించాలని, ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేవిధంగా సామాజిక దృక్పథంతో కూడా బాధ్యత వహించాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అన్నారు. ఈ బర్త్ పోర్టల్‌ను ఉపయోగించాలని కోరారు. గచ్చిబౌలి లోని ఎ.ఐ.జి ఆసుపత్రిలో జరిగిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కె.శశాంక ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ రంగారెడ్డి జిల్లాలో గల రిజిస్ట్రర్ ప్రైవేటు ఆసుపత్రుల వైద్యులకు, గైనరాలజిస్టుకు పిసి అండ్ పిఎన్.డిటి చట్టం, ఎంపిటి చట్టం, సరోగసి చట్టంపై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా రాష్ట్ర సంయుక్త సంచాలకులు డాక్టర్ పద్మజా పాల్గొని, ప్రభుత్వం రూపొందించిన నియమనిబంధనలు సి సెక్షన్ డెలవరీ విదానంలో తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని తెలిపారు. అదేవిధంగా చట్టబద్ధ గర్భస్రావాలు చేసేటప్పుడు కూడా నిర్ధిష్ట ప్రమాణాలు పాటించాలని తెలిపారు. లేనిచో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సి సెక్షన్ ఆడిట్ చేసేటప్పుడు తప్పనిసరిగా తగిన రికార్డులు చూపించాలని ప్రైవేటు వైద్యులకు సూచించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ...రంగారెడ్డి జిల్లా ఆరోగ్య రంగంలో అభివృద్ధి చెందినప్పటికి కూడా నార్మల్ డెలవరీలు, 0 నుండి 6 సంవత్సరాల పిల్లల సెక్స్ రేషియో(లింగనిష్పత్తి)లో వెనుకంజలో ఉండడానికి గల కారణాలను అధిగమించడానికి ప్రయత్నించాలని వైద్యులను సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సృజన ప్రోగ్రాం ఆఫీసర్, మాత శిశు ఆరోగ్యం మాట్లాడుతూ...మెటర్నల్ ప్రోటోకాల్స్, సరోగసి ప్రోటోకాల్స్ తప్పనిసరిగా రికార్డ్స్ నిర్వహించి సంబంధిత అధికారులకు, బర్త్ మానిటరింగ్ పోర్టల్‌లో నమోదు చేయాలని సూచించారు. ప్రైవేటు ఆసుప్రతులకు వచ్చే ప్రతి టిబి కేసును సంబందిత ప్రభుత్వ ఆరోగ్య కేంద్రంలో నమోదు చేయవలసిందిగా జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ అరుణకుమారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్యఆరోగ్య శాఖ అధికారులు, ప్రైవేటు ఆసుపత్రుల యాజమాన్య వైద్యులు, గైనకాలజిస్టులు తదితరులు పాల్గొన్నారు.



శామీర్‌పేటలోని సిలబ్రిటీ ఆరంజ్‌బౌల్ వద్ద రోడ్డు దగ్ధం చేశారన్న ఫిర్యాదుతో విచారణకు సందర్శించిన డిఎల్‌పిఓ సాంబిరెడ్డి

# రోడ్డు తవ్వేశారన్న ఫిర్యాదుతో సందర్శించిన..డిఎల్‌పిఓ సాంబిరెడ్డి

**శామీర్‌పేట, మార్చి 15, ప్రభాతవార్త**

శామీర్‌పేటలోని సెలబ్రిటీ (ఆరంజ్‌బౌల్ రోడ్డు) వద్ద కొందరు మా భూమి అంటూ రోడ్డును తవ్వే చేశారని, రోడ్డు స్థలంను మలుపుకున్నారని విచారణ జరుపాలని సిలబ్రిటీ విల్లా ఓనర్స్ సభ్యులు పలువురు మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన ప్రజావాణిలో ఫిర్యాదు చేయటంతో డిపిఓ ఆదేశాల మేరకు డిఎల్‌పిఓ సాంబిరెడ్డి విచ్చేసి పరిశీలించారు. శుక్రవారం సాయంత్రం శామీర్‌పేటలోని సిలబ్రిటీ క్లబ్ (ఆరంజ్‌బౌల్ రోడ్డు) వద్ద సందర్శించి దగ్ధం చేసిన రోడ్డును, గోడ ఏర్పాటును ఆయన పరిశీలించారు. డిఎల్‌పిఓ సాంబిరెడ్డి రోడ్డును మీ భూమి అని ఉంటే రికార్ఢు చూపించాలని వారిని అనటంతో డాక్యుమెంట్స్ చూపిస్తామని ఉన్నాయని వారు అన్నట్లు, త్వరలోనే మరోసారి డాక్యుమెంట్స్ వారు ఇవ్వగానే పరిశీలిస్తామని డిఎల్‌పిఓ సాంబిరెడ్డి విలేకరులతో పేర్కొన్నారు. అయితే జయారెడ్డి, రాజవెంకటరెడ్డి, మహేశ్‌రెడ్డిలు రోడ్డును దగ్ధం చేశారని వెంటనే విచారణ జరిపి న్యాయం చేయాలని బాధిత సిలబ్రిటీ విల్లా ఓనర్స్ సొసైటీ ప్రసిడెంట్ రాజశేఖరయ్య, కార్యదర్శి వి.అశోక్‌లు డిఎల్‌పిఓను కోరారు. డిఎల్‌పిఓ సాంబిరెడ్డి వెంట శామీర్‌పేట పంచాయతీ కార్యదర్శి మౌనిక, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# పీర్జాదిగూడ కార్పోరేషన్ అభివృద్ధికి కోటి రూపాయల స్పెషల్ ఫండ్

## కమ్యూనిటీ భవనాల నిర్మాణం, మౌలిక సౌకర్యాల అభివృద్ధి

**బోడుప్పల్, మార్చి 15 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధిలో భాగంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధికి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ కోటి రూపాయల నిధులు విడుదల చేసింది. పీర్జాదిగూడలోని 22వ డివిజన్ బుద్ధానగర్‌లోని సీనియర్ సిటిజన్స్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 8లక్షలు, 17వ డివిజన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 5 లక్షలు, మేడిపల్లిలోని 15వ డివిజన్ క్రాంతి కాలనీ లో కమ్యూనిటీ హాల్ 8 లక్షలు. 10వ డివిజన్ లోని ద్వాక్రా బిల్డింగ్ నిర్మాణానికి 2 లక్షలు. 13వ డివిజన్ లో కమలానగర్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 4లక్షలు. 3వ డివిజన్ లో సీసీ రోడ్ల నిర్మాణం 3 లక్షలు. 23వ డివిజన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 3లక్షలు. 8వ డివిజన్ లో బిబి సాహెబ్ మక్త రోడ్ నిసీ 5 నిర్మాణానికి 3 లక్షలుగా కేటాయించారు. పీర్జాదిగూడ కార్పొరేషన్ పరిధిలో మంచినీటి సరఫరా కొరకు (2,3,15 డివిజన్లకు ) 36 లక్షల రూపాయల నిధులను కేటాయించడం జరిగింది. నీటి సమస్యల గురించి ఆఫీసర్ నిర్మల, మేనేజర్ తిరుపతిలతో చర్చించారు. అభివృద్ధిలో భాగంగా కమిటీ హాల్స్ నిర్మించే స్థలాలను పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో మున్సిపల్ ఏఈ బిక్షపతి, అధికారులతో పరిశీలించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పీర్జాదిగూడ కార్పొరేషన్ అభివృద్ధికి నిధులు కేటాయించడం చాలా సంతోషకరమని, ముఖ్యమంత్రి రేవం త్‌రెడ్డి, మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, సీనియర్ నా యకులు మాజీ ఎమ్మెల్యే మల్లిపెద్ది సుధీర్‌రెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు హరివర్ధన్‌రెడ్డి ఇతర కాంగ్రెస్ నాయకులకు పీర్జాదిగూడ కార్పొరేషన్ ప్రజల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాంరెడ్డి, నాగేష్, రంజిత్ రెడ్డి, పవన్ గౌడ్, మోహన్, జనగాచారి, అయిలేష్ యాదవ్, సుదర్శన్ రెడ్డి, బర్రె నాగ రాజు, మనిరాం నాయక్, ఎన్ ఎన్ కే దుర్గ, ఉదయ్‌రాజ్‌గౌడ్, ఉప్పరి ఉదయ్ కుమార్, సుధీర్, విక్రమ్, శ్రీకాంత్ పటేల్, కపిల్, మహిళా అధ్య క్షురాలు శ్రీలత బద్రునాయక్, నంధిత గౌడ్, శారదాగౌడ్, దివ్య పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణం

**కద్తాల్, మార్చి 15 ప్రభాతవార్త :** మండల పరిధిలోని చరికొండ గ్రామంలో శ్రీ వేణుగోపాలస్వామి కళ్యాణం శుక్రవారం అంగరంగ వైభవంగా అర్చకులు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటిసి దశరథ్‌నాయక్, టిపిసిసి సభ్యులు అయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, సింగిల్ విండో చైర్మన్ గంప వెంకటేష్, మాజీ జడ్పీటిసి శ్రీపాతి శ్రీనివాస్‌రెడ్డి, జోగు వీరయ్య, మాజీ సర్పంచ్ భారతమ్మ నరసింహగౌడ్, ఎంపిటిసి సభ్యులు అద్దాల రాములు గౌడ్, అర్చకులు చక్రవర్తి శ్రీనివాసాచార్య, భక్తులు, స్థానిక నాయకులు భీష్మాచారి, జంగయ్యగౌడ్, బాలు, లక్ష్మయ్య పాల్గొన్నారు.



# ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి

## ఎన్నికల హామీలను తప్పక నెరవేరుస్తాం : ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి

**తాండూరు, మార్చి 15, ప్రభాతవార్త :** ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేస్తామని ఎమ్మెల్యే బుయ్యని మనోహార్‌రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు అండగా ఉంటుందని, ఎన్నికల్లో ముదిరాజ్‌లకు ఇచ్చిన ప్రతి హామీని తప్పక నెరవేరుస్తామని తెలిపారు. ప్రభుత్వం ముదిరాజ్ కార్పోరేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించడంతో శుక్రవారం తాండూరు నియోజకవర్గ ముదిరాజ్ సంఘం ఆద్వర్యంలో పట్టణంలోని పీపుల్స్ డిగ్రీ కళాశాలలో ధన్యవాద సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మనోహార్‌రెడ్డి, రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులు రమేష్ మహారాజ్‌తో కలిసి ముఖ్య అథితిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం కులాల పేరుతో పథకాలను ప్రారంభించి ఆయా కులాల వారికి లబ్దిచేకూర్చకుండా కమిషన్‌ల పైనే శ్రద్ధ చూపిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు, మతాలకు అండగా ఉంటుందని తెలిపారు. తాండూరులో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు ముదిరాజ్‌ల పాత్ర కీలకమని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 100రోజుల్లో అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రంలో ఒక్క కుటుంబాన్ని పక్కన పెడితే సుమారు 30వేల మంది నిరుద్యో గులకు ఉద్యోగాలు ఇవ్వడంతో పాటు లబ్ది జరిగిందని అన్నారు. ఎన్నికల సమయం లో ముదిరాజ్‌లకు ఇచ్చిన మాట ప్రకారం త్వరలో ముదిరాజ్ భవన్ నిర్మాణానికి భుమి కేటాయించనున్నట్లు తెలిపారు. స్థానిక సంస్థలతో పాటు జిల్లా స్థాయి వరకు రాజకీయంగా అవకాశం కల్పిస్తామని, త్వరలో వేయనున్న ఇందిరమ్మ కమిటీలలో ప్రతి గ్రామం నుండి ముదిరాజ్‌లకు అవకాశం కల్పిస్తామని భరోసా ఇచ్చారు. రమేష్ మహారాజ్ చెప్పిన విదంగా స్మశాన వాటిక నిర్మాణం కోసం త్వరలో పనులు ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ముదిరాజ్ సంఘం నుంచి పూర్తి మద్దతు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి ఇచ్చి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం ముదిరాజ్ సంఘం సభ్యులతో కలిసి సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాబిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ తాటికొండ స్వప్న, ముదిరాజ్ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

# దేవరయాంజాల్‌లో అక్రమ నిర్మాణాలు అరికట్టాలి



మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు లక్ష్మీనారాయణ దృశ్యం, దేవరయాంజాల్ రెవెన్యూ పరిధిలో అక్రమ నిర్మాణాల దృశ్యం

**శామీర్‌పేట, మార్చి 15, ప్రభాతవార్త**

తూంకుంట మున్సిపాల్టీ పరిధిలోని దేవరయాంజాల్ రెవెన్యూ పరిధిలో అనుమతులు లేకుండ అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నట్లు వెంటనే అక్రమ నిర్మాణాలను అరికట్టాలని తూంకుంట మున్సిపల్ కమిషనర్ వెంకట గోపాల్‌ను తూంకుంట మున్సిపాల్టీ కాంగ్రెస్ ఓబిసి చైర్మన్ పి.లక్ష్మినారాయణ కలిసి ఫిర్యాదు చేశారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని దేవరయాంజాల్‌లో ప్రభుత్వ భూముల్లో, దేవాదాయ భూములలో అక్రమంగ నిర్మాణాలు జరుగుతున్నట్లు, గోదాములు, పంక్షన్‌హాల్స్ అంటూ అనుమతులు లేకుండ జోరుగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయన్నారు. ప్రకృతి రిసార్టు పక్కన గల సర్వేనెంబరు 63లో ప్రభుత్వ భూమి, దేవాదాయ భూమిలో మున్సిపల్ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండ అతిపెద్దగ అక్రమంగ గోదాముల, నిర్మా ణాలు జరుగుతున్నట్లు వెంటనే విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని లక్ష్మినారాయణ కమిషనర్‌ను కోరారు. ప్రభుత్వానికి, మున్సిపాల్టీకి నష్టం వాటిల్లే విధంగ జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఆయన కోరారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకో వాలని అక్రమ కట్టడాలను అరికట్టాలని మున్సిపల్ కమిష నర్‌ను ఆయన కోరారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ ప్రత్యేక చొరవ తీసుకుని అక్రమ నిర్మాణ పనులు అరికట్టాలని ఆయన కోరారు.

## సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు కృషి చేస్తా

### -ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్



ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్‌కు వినతిపత్రం సమర్పిస్తున్న జిల్లా సాధన సమితి సభ్యులు

**సికింద్రాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:**
సికింద్రాబాద్ జిల్లాను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి లేఖ రాస్తానని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అన్నారు. సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటు చేయాలని కోరుతూ చేపట్టిన ఉద్యమానికి మద్దతు కోరుతూ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్‌కుమార్ గౌడ్ అధ్వర్యంలో సమితి సభ్యులు శుక్రవారం ఎమ్మెల్యే గోపినాథ్‌ను ఆయన కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు.సికింద్రాబాద్ జిల్లా ఏర్పాటుకు తన సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు అయితే ప్రత్యేకంగా నిధులు మంజూరయ్యే అవకాశం ఉంటుందని,మరింత అభివృద్ధి జరిగి అనేక ప్రజా సమస్యలు పరిష్కారం అవుగాయని అన్నారు. జిల్లా ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ త్వరలోనే ముఖ్యమంత్రికి తాను లేఖ రాస్తానని హామి ఇచ్చారు. ఈ కార్యాక్రమంలో సమితి సభ్యులు సాదం బాల్‌రాజ్ యాదవ్, శైలేందర్, కృష్ణ ముదిరాజ్, రవీందర్‌సాగర్, జగదీష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగాలలో నిర్భయంగా పాల్గొనాలి : ఎస్.కె.మహమూద్

**మెహిదీపట్నం, మార్చి 15, ప్రభాతవార్త :**
మహిళలు అన్నిరంగాలలో నిర్భయంగా పాల్గొని విజయం సాధించాలని తెలంగాణ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ఎస్.కె.మహమూద్ అన్నారు. శుక్రవారం మెహిదీపట్నం సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో మహిళా సాధికారత పై జాతీయ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్.కె.మహమూద్, డీన్ మరియు హెడ్ డిపార్ట్‌మెంట్ ఎకనామిక్స్ ఇక్ఫై యూనివర్సిటీ ప్రొఫెసర్ తమ్మాకోటిరెడ్డి, ట్రైబల్ కల్చరల్ అండ్ రీసెర్చ్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి మాట్లాడారు. నేటి మహిళలు పురుషులతో సమానంగా పోటీ పడుతుండడం సంతోషకరమన్నారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ కళాశాల ఉమెన్స్ స్టడీస్ విభాగం ఆద్వర్యంలో అత్యుత్తమ మహిళా పురస్కారం అయిన శ్రేయసి పురస్కారం ఇవ్వడం ఆనవాయితీ. సెయింట్ ఆన్స్ కళశాల పూర్వ విధ్యార్థిని అయిన డాక్టర్ సిస్టర్ రెవరెండ్ ఆంథోనమ్మ మదర్ జనరల్ మరియు డాక్టర్ అనిత ఏవంజెలెన్ జాయింట్ డైరెక్టర్ ఫొరెన్సిక్ విభాగం ఈ అత్యుత్తమ పురస్కారంతో సన్మానించారు. కార్యక్రమంలో కళశాల ప్రిన్సిపల్ డాక్టర్ సిస్టర్ జయరాణి, సదస్సు కన్వీనర్‌లు ఈసంపల్లి సునిత, పోపి దేవినాథ్‌లు ఉన్నారు.

## జోపిడి సంఘం లబ్ధిదారులకు న్యాయం చేస్తాం : తలసాని



ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌తో సమావేశమైన 2వ వార్డు జోపిడి సంఘం బస్తీ లబ్ధిదారులు

**కంటోన్మెంట్,మార్చి 15 ప్రభాతవార్త:**
కంటోన్మెంట్ నియోజకవర్గం 2వ వార్డు నారాయణ జోపిడి సంఘం బస్తీలో కొనసాగుతున్న డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణం పనులు వేగవంతం చేయాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్ పనులు వేగవంతం చేయాలని కోరుతూ బోయిన్‌పల్లి మార్కెట్ మాజీ చైర్మన్ టీఎన్.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శుక్రవారం మాజీ మంత్రి,ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్‌ను మారేడ్‌పల్లిలోని ఆయన నివాసంలో కలిసి వారు స్థానికులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలు, ఆయన దృష్టికి తెచ్చారు. డబుల్‌బెడ్ రూమ్ ఇంజనీర్లతో చర్చించి ఇండ్ల నిర్మాణం పనులు సాఫీగా జరిగేట్లు చర్యలు తీసుకుంటామని తలసాని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రహీం, జరినా, షకీరా, సక్కుబాయి పాల్గొన్నారు.

### సాంప్రదాయ దుస్తుల్లో విఎన్‌ఆర్ విజెఐఈటి విద్యార్థుల సందడి

**నిజాంపేట్, మార్చి 15, ప్రభాతవార్త**
విఎన్‌ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో సిన్టిలేషన్స్ 2కె24 పేరిట కల్చరల్ ఫెస్ట్ నిర్వహిస్తుండగా ఈ వేడుకల్లో భాగంగా శుక్రవారం ఎథ్నిక్‌డే సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు రంగురంగుల సాంప్రదాయక దుస్తుల్లో కళకళలాడుతూ, మిత్రబృందాలతో కలిసి సెల్ఫీలు తీసుకుంటూ సందడి చేస్తూ, ర్యాంప్ వాక్ చేసారు. మిస్టర్ అండ్ మిస్ సిన్టి పేరిట విజేతలను ఎంపిక చేశారు. ప్రముఖ చలనచిత్ర గాయనీ గాయకులు హరిచరణ్, రమ్య బెహరా తమ మ్యూజికల్ నైట్‌తో ఆకట్టుకున్నారు. కళాశాల మ్యూజిక్ క్లబ్ క్రెసెండో సభ్యులు తమ సంగీతంతో ఆహుతలను అలరించారు. ఈ కార్యక్రమంలో పొటేల్ చిత్ర బృందం పాల్గొని రాబోయే తమ చిత్రాన్ని విద్యార్థులకు పరిచయం చేశారు.

## ఉజ్జయినీ మహాకాళీ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

### -సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి డా.కోట నీలిమ



ఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న కోట నీలిమ.

**బేగంపేట మార్చి 15,ప్రభాతవార్త**
సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ అమ్మ వారి ఆలయ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని సనత్‌నగర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ,తెలంగాణా పీసీసీ ప్రధాన కార్యదర్శి ,ఏఐసీసీ సభ్యురాలు డా.కోట నీలిమ అన్నారు.శుక్రవారం సికింద్రాబాద్ శ్రీఉజ్జయినీ మహాకాళీ ఆలయంలో నిర్వహించిన సమావేశంలో ఆమె పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మ వారి ఆలయాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు,భక్తులకు సౌకర్యాలను మరింత మెరుగు పర్చేందుకు కృషి చేస్తానన్నారు.ఇందుకు కావాల్సిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ సురిటి కామేష్ ,ఈ ఓ గుత్తా మనోహర్‌రెడ్డి,కాంగ్రెస్ నాయకులు సనత్‌నగర్ నియోజకవర్గం ఏ బ్లాక్ అధ్యక్షులు త్రికాల మనోజ్ కుమార్ ముదిరాజ్,డివిజన్ అధ్యక్షులు మల్లిఖార్జున్,హేమంత్‌సింగ్, శ్రీకాంత్‌చారి, ఉష,శివ, రఘు, విను,చక్రంలు పాల్గొన్నారు.

## కెసిఆర్ తనకు బిఆర్‌ఎస్ పార్టీ తరపున భువనగిరి ఎంపి సీటు కేటాయించాలి

**-అమరుల కుటుంబాలకు న్యాయం జరగలేదు**
**-ఉద్యమ ద్రోహులు అందలమెక్కారు**
**-శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ ఆరోపణ**



గన్‌పార్కులో అమర వీరుల స్థూపం వద్ద మీడియాతో మాట్లాడుతున్న శ్రీకాంతాచారి తల్లి శంకరమ్మ

**సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:**
వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో భువనగిరి నియోజకవర్గం పోటి చేసేందుక బిఆర్‌ఎస్ అభ్యర్థిగా అవకాశం కల్పించాలని తెలంగాణ అమరుడు శ్రీకాంతచారి తల్లి శంకరమ్మ కోరారు. ఈ మేరకు బిఆర్‌ఎస్ అధినేత, మాజీ సిఎం కెసిఆర్‌కు ఆమె విజ్ఞప్తి చేశారు. శుక్రవారం ఆమె గన్‌పార్కులో అమర వీరుల స్థూపం వద్ద శ్రీకాంతాచారి చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి మాట్లాడారు. తెలంగాణ ఉద్యమ ద్రోహులకు బిఆర్‌ఎస్ పదవులు ఇచ్చిందని, కెసిఆర్ తనకు టిక్కెట్ ఇచ్చి గెలిపించాలని డిమాండ్ చేశారు. ఏ రాజకీయ పార్టీ తనకు టిక్కెట్ ఇవ్వకపోయిన స్వతంత్ర అభ్యర్థిగా పోటిచేస్తానని, అన్ని పార్టీలు అభ్యర్థులను ప్రకటించకుండా తనకు మద్దతు ఇవ్వాలని కోరారు. తెలంగాణ కోసం ప్రాణాలు అర్పించిన అమరుల కుటుంబాలు పది ఏళ్ళుగా న్యాయం కోసం ఎదురు చూస్తున్నాయని, నా బిడ్డతోపాటు 1000 మంది అమరులైనారని ఆ కుటుంబాలకు ఇప్పటి వరకు చట్టసభల్లోగాని, నామినేటేడ్ పదవులు కూడా రాలేదని, ఉద్యమంలో పనిచేయని వారు మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు అయ్యారని ఆమె ఆరోపించారు. ఇప్పటికైనా అన్ని పార్టీలు అమరవీరుల కుటుంబాలను గుర్తించాలని శంకరమ్మ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో న్యాయవాది నరసింహారావు, నర్సింహాచారి, శివ వస్త్వల్య, వీరాచారి, వెంకటాచారి, వసంత, సునంద పాల్గొన్నారు.

## 8 లక్షల మంది బ్యాంక్ ఉద్యోగులకు 17 శాతం వేతనం పెంపు



బి.ఎస్.రాంబాబుకు ఆత్మీయ సత్కారం చేస్తున్న కార్మిక సంఘాల నేతలు రమణ, వి.ఎస్.బోస్ తదితరులు

**సైఫాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:**
బ్యాంకు ఉద్యోగుల వేతన ఒప్పందంలో కీలక పాత్ర పోషించిన ఆల్ ఇండియా బ్యాంక్ ఎంప్లాయిస్ అసోసియేషన్ కార్యదర్శి బి.ఎస్.రాంబాబును శుక్రవారం నాడిక్కడ ఎఐటియుసి రాష్ట్ర కార్యాలయంలో పలు కార్మిక సంఘాలు ఘనంగా ఆత్మీయ సత్కారం చేపట్టారు. ఈ నెల 8వ తేదీన ఇండియన్ బ్యాంక్స్ అసోసియేషన్, యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ మధ్య ముంబాయిలో వేతన ఒప్పంద సవరణ జరిగింది. ఈ ఒప్పందం వల్ల గత ఏడాది నవంబరు 1వ తేదీ నుంచి 8 లక్షల మంది బ్యాంకు ఉద్యోగులకు 17 శాతం వేతనాలు, ఇతర అలవెన్స్‌లు పెంపుతో పాటు సెలవులు, ఎల్‌ఎఫ్‌సి తదితర అంశాల పెరుగుదలతో ఈ ఒప్పందం జరిగింది. బ్యాంక్ ఉద్యోగులు ఒక్క రోజు కూడా సమ్మె చేయకుండా అతి తక్కువ వ్యవధిలో 12వ ద్వైపాక్షిక వేతన ఒప్పందం జరగడంతో పలు కార్మిక సంఘాల నేతలు రాంబాబును అభినందించి, ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో యుఎఫ్‌పియు కన్వీనర్ ఎస్. వి. రమణ, పబ్లిక్ సెక్టార్ యూనియన్స్ కో–ఆర్డినేటర్ వి. ఎస్. బోస్, సిసిజిఇడబ్ల్యూ ఉపాధ్యక్షుడు పి.సురేష్, ఐడిఇ ఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.చంద్రయ్య, వివిధ సంఘాల నేతలు రఘునాధన్, పి.మహేష్, ఎం.శివశంకర్, వి.వి. దుర్గారావు, జి.ఎస్.శాస్త్రీ, సి.ఎన్.నాయుడు, ఎస్.ఎ. నాయుడు, కె.వి. రావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ బకాయిలు తక్షణమే చెల్లించాలి

**-అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి విద్యార్థుల కుటుంబసభ్యుల డిమాండ్**



ధర్నాలో పాల్గొన్న విద్యార్థుల అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి కుటుంబ సభ్యులు

**ధర్నాచౌక్, మార్చి 15, ప్రభాతవార్త:**
జీవో నెంబర్ 36 ప్రకారం ఉన్నత విద్యను అభ్యసించే ఎస్టీ విద్యార్థులకు అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్‌షిప్ బకాయిలు తక్షణమే చెల్లించాలని అంద్కర్ ఓవర్సీస్ విద్యానిధి విద్యార్థుల కుటుంబసభ్యులు డిమాండ్ చేశారు. శుక్రవారం వారు ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో స్కాలర్‌షిప్ బకాయిలు చెల్లించి, విద్యార్థులను ఆదుకోవాలని కోరుతూ ఒక్కరోజు ధర్నా చేపట్టారు. ఈ ధర్నానుద్దేసించి వారు మాట్లాడుతూ జీవో నెంబర్ 36 ప్రకారం 35 సంవత్సరాల లోపు వయసు ఉన్న వారు ఎప్పుడు ఉన్నత విద్యను అభ్యసించినా స్కాలర్‌షిప్ ఇవ్వాలని, కానీ ఇటీవల చదువు మధ్యలో మూడు సంవత్సరాలు గ్యాప్ వచ్చిందనే వంకతో స్కాలర్‌షిప్‌లు ఇవ్వకుండా నిలిపివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. స్కాలర్‌షిప్‌లు వస్తాయనే ఆశతో ఉన్నత విద్యకు విదేశాలకు వెళ్లిన తమ పిల్లలు అక్కడ డబ్బులు లేక చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ఐదు సంవత్సరాలు గ్యాప్ తరువాత ఉన్నత చదువులకు వెళ్లినా కూడా స్కాలర్‌షిప్ ఇచ్చేవారని, మరి ఇప్పుడు కొత్తగా మూడు సంవత్సరాలు గ్యాప్ వచ్చిందంటూ స్కాలర్‌షిప్ చెల్లించకుండా నిలిపివేయటం ఏం న్యాయమని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి, తమ పిల్లలకు న్యాయం చేయాలని, వారికి ఇవ్వవలసిన స్కాలర్‌షిప్ తక్షణమే చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల కుటుంబ సభ్యులు బద్రీరాథోడ్, లకావత్ మాన్‌సింగ్, గూడ రాంబాబు, జమున, శంకర్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## టెట్ ఓకే ..టీచర్ పోస్టుల సంఖ్య పెంచాలి

**-రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య డిమాండ్**



అభివాదం చేస్తున్న ఆర్.కృష్ణయ్య, గుజ్జకృష్ణ, నీల వెంకటేష్ తదితరులు

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:**
రాష్ట్ర ప్రభుత్వం టెట్ ప్రకటించడం హర్షనీయమని టెట్ వేసినట్లే టీచర్ పోస్టుల సంఖ్యను కూడా పెంచాలని బిసిసంక్షేమసంఘం జాతీయ అధ్యక్షులు ఎంపి. ఆర్.కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు గురువారం కాచిగూడలో జాతీయ కన్వీనర్ గుజ్జకృష్ణ, నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేశ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రభుత్వం టెట్ ప్రకటించడం నిరుద్యోగుల పోరాట విజయం అన్నారు. దీనివల్ల టీచర్ పోస్టులకు లక్షలాదిమంది బిఈడీ, డిఈడీ అభ్యర్థులకు అర్హత లభిస్తుందన్నారు. అయితే 11వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటించారని ఉపాధ్యాయ సంఘాలు 24వేలకు పైగా టీచర్‌పోస్టులు ఖాళీగా ఉన్నట్లు చెబుతున్నాయన్నారు. అలాగే 10వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్లు, స్కూల్ టీచర్లకు ప్రమోషన్లు ఇస్తే ఇంకో 10వేల పోస్టులు వస్తాయన్నారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు సైతం తక్కువగా ఉన్నాయని బిఈడీ చేసినవాళ్లు నాలుగు లక్షలకుపైగా ఉంటే 2200మాత్రమే పోస్టులు ఉన్నాయన్నారు. కావున ప్రభుత్వం ఖాళీలన్నింటటిని క్షుణ్ణంగా పరిశీలించి పోస్టుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో నాయకులు నందగోపాల్, రామకృష్ణ, అనంతయ్య, జి.కృష్ణయాదవ్, విజయ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### 'త్యాగరాజ పంచరత్న కీర్తనలు' తెలుగు జాతి సంపద



సంగీత విద్వాంసురాలు డాక్టర్ శేషులతను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:**
శాస్త్రీయ సంగీతాన్ని అధ్యయనం చేసిన గొప్ప సంగీత విద్వాంసురాలు డాక్టర్ శేషులత అని దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ పాలకుర్తి మధుసూదన్‌రావు అన్నారు. సంగీత విద్వాన్, సంగీత అలంకార్ డాక్టర్ శేషులతచే 'త్యాగరాజ పంచరత్న కీర్తనలు' కార్యక్రమం చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలోని కళాసుబ్బారావు కళావేదికలో రాగరాగిణి సంస్థ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎం.వి.రమణకుమారి, ఎంవి.సుబ్బలక్ష్మి ఆధ్వర్యంలో జరిగింది. ప్రముఖ సాహితీవేత్త, సినీకవి, దర్శకులు డాక్టర్ వడ్డేపల్లి కృష్ణ అధ్యక్షతన జరిగిన ఈ సభలో గానసభ అధ్యక్షుడు కళావిఎస్.జనార్ధనమూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషులత 'త్యాగరాజ పంచరత్న కీర్తనలు' కార్యక్రమం అద్భుతంగా సాగింది. వయోలిన్‌పై ఎం.శశిభూషణ్‌రావు, మృదంంపై డి.తారకరామ్ వాద్యసహకారాన్ని అందించారు. నేదునూరి కృష్ణమూర్తి ఆదేశానుసారం భద్రాచల రామదాసు కీర్తనలనుప్రచారంచేస్తూ నగరంలో అనేక వర్క్‌షాప్‌లు నిర్వహిస్తూ, అసంఖ్యాక శిష్యగణంతో గురువుగా రాణిస్తూ పేరును సంపాదించిన గొప్ప సంగీత విద్వాంసురాలు శేషులత అని అన్నారు. త్యాగరాజ పంచరత్న గోష్ఠి గానం ఎక్కడున్నా ఆమె ప్రధానంగా పాల్గొంటూ ఆ సభను రక్తికట్టిస్తూ అశేష జనసందోహాలను విశేషంగా ఆకట్టుకునే ప్రతిభావంతురాలు అని అన్నారు.

### వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయం పునర్‌నిర్మాణ కమిటీకి దరఖాస్తులు

**చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:**
వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం పునర్ నిర్మాణ కమిటీ ఏర్పాటు కోసం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ వి.అనీల్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ మేరకు కమిషనర్ జారీ చేసిన ప్రతులను శుక్రవారం వివేక్‌నగర్ ఆలయంలో నోటీసుబోర్డులో అంటించారు. నోటిఫికేషన్ జారీ అయిన రోజు నుంచి 10రోజుల్లోగా ఆసక్తిగల భక్తులు, స్థానికులు సహాయ కమిషనర్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, బొగ్గులకుంట, హైదరాబాద్‌కు దరఖాస్తులు సమర్పించాల్సి ఉంటుందని ఆలయం ఈవో మాచర్ల దేవనాథం వివరించారు. కాగా నోటిఫికేషన్ ప్రతులు ముషీరాబాద్ తహశీల్దార్ కార్యాలయం, జిహెచ్‌ఎంసి వార్డు కార్యాలయం నోటీసుబోర్డులపై అతికించినట్లు వివరించారు.

### వినియోగదారులకు సహాయపడడమే లక్ష్యం

శామిర్‌పేట మార్చి15,ప్రభాతవార్త : తమ బిజినెస్ కస్టమర్స్ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియడానికి ముందు గొప్ప డీల్స్‌తో ఆపరిష్కృతంగా ఉన్న కొనుగోళ్లను పూర్తి చేయడంలో సహాయపడటానికి ఆర్థిక సంవత్సరం సేల్ ముగింపును అమేజాన్ బిజినెస్ ఈ రోజు ప్రకటించింది. బిజినెస్ కస్టమర్స్ తమ సంబంధిత ఎంపికను కనుగొనదంలో ,ఖర్చులను ఆదా చేయడానికి ఈ కొనుగోళ్లపై పెరిగిన క్యాష్ బాక్ ఆఫర్స్ పొంద డానికి ఈ కార్యక్రమం సహాయపడుతుందని వెల్లడించింది.

## 3వ సారి బిజెపి అధికారంలోకి వస్తుంది : కిషన్ రెడ్డి దీమా



అడ్డగుట్టలో పవర్‌బోర్‌వెల్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి నేతలు శ్యామ్ సుందర్ గౌడ్, మేకల సారంగపాని తదితరులు

**అడ్డగుట్ట,మార్చి 15 ప్రభాతవార్త:**
కేంద్రంలో బిజెపి ప్రభుత్వం 3వ సారి అధికారంలోకి వస్తుందని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి తెలిపారు. అడ్డగుట్ట డివిజన్ సాయి నగర్‌లో రూ. 5లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన పవర్‌బోర్‌వెల్, సిన్‌టెక్స్ ట్యాంక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం, దేశాభివృద్ధి కోసం ప్రధాని నరేంద్ర మోడి చేపట్టిన కార్యక్రమాలను ప్రపంచ దేశాలు ప్రశంసిస్తున్నాయ న్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలి పించాలని విజ్ఞప్తి చేశారు. అదే విధంగా తుకారాం గేట్ కొండా రెడ్డి పార్కులో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్‌ను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బిజెపి మహంకాలి జిల్లా అధ్యక్షులు శ్యామ్ సుందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి మేకల సారం గపాని, నాయకులు మాజీ మేయర్ బండ కార్తీక రెడ్డి, నాయకులు మద్దెర్ల శ్యామ్ ుసుందర్, రవిప్ర సాద్ గౌడ్,కన్నాభిరామ్, అంబాల మహేశ్, జి. నరేందర్, గెల్లు ఉదయ్ యాదవ్, ,హంసరాజ్, సాయిబాబా, డిప్యూటీ కమిషనర్ సుభాష్ రావ్, జలమండలి ఇంజనీర్లు క్రిష్ణ, ప్రశాంతి, వేణు తదితరులు పాల్గొన్నారు.

### సినారె పాట ఉన్నంతకాలం ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుంది

**-వంశీ రామరాజు, నంగునూరి చంద్రశేఖర్**



గాయనీ గాయకులను సత్కరించిన దృశ్యం

**చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:**
తెలుగు చలనచిత్రసీమ ఉన్నంతకాలం డాక్టర్ సి.నారాయణరెడ్డి రాసిన పాటలు చిరస్థాయిగా నిలిచి ఉంటాయని వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు, తిరుమల బ్యాంక్ వ్యవస్థాపక చైర్మన్ నంగునూరిచంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో వంశీ కల్చరల్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్, సుశీలా నారాయణరెడ్డి ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో జ్ఞానపీఠ పురస్కారగ్రహీత, పద్మ భూషణ్, రాజ్యసభ పూర్వ సభ్యులు డాక్టర్ సి. నారాయణరెడ్డి తొలి సినీగీతం రచించి 65 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా 'డాక్టర్ సినారె పాటకు పట్టాభిషేకం' కార్యక్రమం వంశీ సంస్థల అధినేత, కళాబ్రహ్మ డాక్టర్ వంశీ రామరాజు ఆధ్వర్యంలో జరిగింది. వంశీ సంస్థలతో డాక్టర్ సినారెకు అవినాభావ సంబంధం ఉందని, తమకు ఎంతో ఆప్తులు అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని ప్రముఖ గాయనీ గాయకులు డి.ఎ.మిత్ర, శివశంకరి గీతాంజలి, శశికళాస్వామి, వైఎస్.రామకృష్ణ, కృష్ణప్రసాద్ తదితరులు సినారె రాసిన పాటలను గానం చేసి అందరి నుంచి ప్రశంసలు అందుకున్నారు. ఈ సంగీత కార్యక్రమానికి కీబోర్డుపై సూర్యతేజ, ప్యాడ్స్ పై శివరామ్, తబలపై మోహన్ వాద్యసహకారాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వంశీ అధ్యక్షురాలు డాక్టర్ తెన్నేటి సుధాదేవి, వంశీ మేనేజింగ్ ట్రస్టీ సుంకరపల్లి శైలజ తదితరులు పాల్గొన్నారు.

### వంజరి కులస్థుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని వినతి

**తార్నాక, మార్చి 15 ప్రభాతవార్త:**
బీసి కులాలకు ప్రత్యేక కార్పోరేషన్లు ఏర్పాటు చేస్తున్న ప్రభుత్వం వంజరి కులానికి ప్రత్యేక కార్పోరేషన్‌ను ఏర్పాటు చేయాలని కోరుతూ శుక్రవారం తార్నాకలోని తెలంగాణ వంజరి సంఘం నాయకులు సచివాలయంలో బీసి సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి బుర్రవెంకటేశంను కలిసి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ తెలంగాణలోని వంజరి సామాజిక వర్గం ప్రజలు సంచార జాతులుగా ఉంటూ చట్టసభలకు దూరంగా వెనుకబడి ఉన్నామని తెలిపారు. మా కుల స్థితి గతులను ఏప్రభుత్వాలు తమను పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా బీసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం రేవంత్ రెడ్డి, తమ వర్గాల అభ్యున్నతికి ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు తీసుకోవాలని వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వంజరి సంఘం అధ్యక్షులు కాలేరు నరేందర్, ప్రధాన కార్యదర్శి కందారి వెంకటేశం, కోషాధికారి కాలేరు అమరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీఉపకులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయాలి

**-వేంనరేందర్‌రెడ్డికి ఎస్సీఉపకులాల హక్కుల పోరాట సమితి వినతి**



తమసమస్యలు వేంనరేందరరెడ్డికి వివరిస్తున్న బైరి వెంకటేశం తదితరులు

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:**
కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఎస్సీఉపకులాల కార్పొరేషన్ ఏర్పాటుపై స్పష్టత ఇవ్వాలని ఎస్సీఉపకులాల హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షులు బైరి వెంకటేష్ మోచి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వెంకటేశం మోచి మాట్లాడుతూ రాష్ట్ర కాబినేట్ సమావేశంలో మాల,మాల ఉపకులాలకు ఒక కార్పొరేషన్, మాదిగ ,మాదిగ ఉపకులాలకు మరో కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడంలో స్పష్టత లేదన్నారు. గతంలో ఏర్పాటు చేసిన ఎస్సీ కార్పొరేషన్ వల్ల మాల,మాదిగ కులాలే పూర్తిగా లబ్దిపొంది ఇతర వెనుకబడ్డ 57కులాలు తీవ్రంగానష్టపోయారన్నారు. షెడ్యూల్ కులాల జాబితాలో ఉన్న 59 ఉపకులాలు స్వతంత్ర్య ప్రతిపత్తి , ప్రత్యేక సాంప్రదాయాలు కలిగి ఉన్నాయని ఏ ఒక్కకులం మరో కులానికి ఉపకులం కాదన్నారు. కొంతమందికుట్రల వల్లే వెనబడ్డ దళిత కులాలపై ఉపకులాలనే ముద్ర వేశారన్నారు. ఈఅంశాన్ని వేం నరేందర్‌రెడ్డికి వివరించగా సిఎం దృష్టికి తీసుకెళ్ళి త్వరలో స్పష్టతనిస్తామని తెలిపారని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చంద్రగిరి సత్యనారాయణ, రాయిల లక్ష్మీ నర్సయ్య చిందు, మటపతి నాగయ్య స్వామి, బేడ జంగం నాయకులు బలరాం, శివ తదితరులు పాల్గొన్నారు.

### మిస్ అమిస్టెడ్ 2024 కిరీటాన్నికైవసం చేసుకున్నప్రార్థన సంపతి




ప్రార్థన సంపతి సన్మానిస్తున్న శివ శివాని విద్యా సంస సభ్యులు

**పేట్ బషీరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త**
మిస్‌టీన్ గ్రాండ్ యూనివెర్సో ఫస్ట్ రన్నర్‌ప్‌గా శివ శివాని విద్యా సంస్థ అధినేత కుమార్తె ప్రార్థన సంపతి ఎంపికయ్యింది. ఫిబ్రవరి 27న సౌత్ అమెరికాలోని కొలంబియాలో జరిగిన ఈ టీన్ మిస్‌టీన్ గ్రాండ్ యూనివెర్సో ఫస్ట్ రన్నర్‌ఆప్‌తో పాటు మిస్ అమిస్టెడ్ కిరిటాన్ని కైవసం చేసుకుంది. ఈ కిరీటాన్ని గెలుచుకున్న తొలి భారతీయురాలిగా, తొలి ఆసియా వాసిగా గుర్తింపు పొందింది. గ్రాండ్ ఫినాలే కోసం ప్రపంచం నలుమూలల నుండి 36మందికి పైగా యువతులు షార్ట్‌లిస్ట్ చేయబడ్డారు. గత సంవత్సరం నవంబర్‌లో జైపూర్‌లో జరిగిన మిస్‌టీన్ గ్రాండ్ ఇండియా కిరీటాన్ని కైవసం చేసుకుంది. ఇందులో మొత్తం 45మంది యువతులు పాల్గొన్నారు. శుక్రవారం హైదరాబాద్‌కు విచ్చేసిన ప్రార్థన సంపతిని ఘనంగా ఆహ్వానించారు. విద్య సంస్థల అధ్యాపకులు, పిడిజిఎం కళాశాల డైరెక్టర్ డా.రమణారావు, డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ మమతా, స్కూల్ ప్రిన్సిపల్ శారద, ఇంటర్ కాలేజీ ప్రిన్సిపల్ మదన్ ప్రార్థన సంపతి, విద్యా సంస్థ డిప్యూటీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ డా.శైలేష్ సంపతి, అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ దీపికా సంపతి సన్మానించారు.

## జర్నలిస్టుల సంక్షేమనికి, ప్రెస్‌క్లబ్ అబివృద్ధికి కృషి

### -ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



ప్రెస్‌క్లబ్ కమిటీతో కలిసి డైరీ ఆవిష్కరిస్తున్న సిఎం రేవంత్‌రెడ్డి

**హైరదాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:**
జర్నలిస్టుల సంక్షేమానికి ,ప్రెస్‌క్లబ్ అభివృద్ధికి తనవంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ నిర్వహించే కార్యక్రమానికి తమ ప్రభుత్వ మద్దతు సంపూర్ణంగా ఉంటుందన్నారు. ఈమేరకు శుక్రవారం జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో హైదరాబాద్ ప్రెస్‌క్లబ్ 2024 సంవత్సర డైరీని సిఎం ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు వేణుగోపాల్ నాయుడు, ప్రధాన కార్యదర్శి ఆర్. రవికాంత్‌రెడ్డి, ఉపాధ్యక్షులు శ్రీకాంత్‌రావు, ఉపాధ్యక్షురాలు సి.వనజ, సంయుక్తకార్యదర్శి చిలుకూరి హరిప్రసాద్, రమేష్ వైట్ల, కోశాధికారి రాజేష్, ఈసి సభ్యులు ఉమాదేవి, బాపూరావు, శ్రీనివాస్ తీగుళ్ల, బిగోపరాజు, వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టుల పక్షపాతి అని చెప్పిన సిఎం వారి సమస్యల పరిష్కారాని కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

## తెలంగాణ తమిళ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**చిక్కడపల్లి, మార్చి 15 ప్రభాతవార్త:**
తెలంగాణ తమిళ సంఘం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎంకె.బోస్, ఉపాధ్యక్షుడు పి.ధర్మశీలం, ప్రధాన కార్యదర్శి ఎస్.రాజ్‌కుమార్ వివరించారు. శుక్రవారం బాగ్‌లింగంపల్లిలో ఈ కార్యక్రమానికి సంబంధించిన వివరాలు వెల్లడించారు. 17న సాయంత్రం నగరంలోని సికింద్రాబాద్ కీస్ మహిళా పాఠశాలలో జరిగే ఈ కార్యక్రమంలో సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు, ఉచిత దంత వైద్యశిబిరం, వివిధ అంశాల్లో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు, ప్రముఖుల ప్రసంగాలుంటాయని వివరించారు.



చిన్నారెడ్డికి శుభాకాంక్షలు తెలుపుతున్న పి.లక్ష్మారెడ్డి

## ప్రణాళిక సంఘం వైస్‌చైర్మన్‌ను కలిసిన మాజీ డిసిసిబి చైర్మన్

**పెద్దేముల్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్‌పి.చిన్నారెడ్డిని మాజీ డీసీసిబి చైర్మన్ పి.లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగాకలిసారు. శుక్రవారం హైదరాబాద్‌లో ప్రణాళిక సంఘం వైస్ చైర్మన్‌చిన్నారెడ్డి నివాసంలో మాజీ డీసీసిబి చైర్మన్, ప్రస్తుత తట్టెపల్లి చైర్మన్ పి.లక్ష్మారెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## యోగాతో మానసిక ప్రశాంతత : వెంకటేష్



యోగా చేస్తున్న విద్యార్థులు

**యాచారం మార్చి15,ప్రభాతవార్త :** యోగాతో మానసిక ప్రశాంతత శారీరక దారోడియం పెంపుతుందని ఆర్టిసి ఉద్యోగి కొండాపురం వెంకటేశం పేర్కొన్నారు.యాచారం మండల పరిధిలోని నందన పార్టీ బాలుర వసతి గృహంలో గత కొన్ని రోజులుగా కొండాపురం వెంకటేశం విద్యార్థులకు ఉచితంగా యోగ శిక్షణ తరగతులను ఏర్పాటు చేశారు. వెంకటేశం గతంలో ఆయన ఓ ప్రమాదవశాత్తు కాలికి గాయమై ఇబ్బందులు గురికాగా ప్రమాదం నుండి గాయని యోగా ద్వారా సహజంగా మళ్లీ అదే స్థితికి తీసుకురాగలిగారని అదే సంకల్పంతో యోగతో తోటి వారికి మేలు చేయాలని సంకల్పంతో ఉచితంగా ఆ ప్రభుత్వ వసతి గృహంలో విద్యార్థులకు ఉచితంగా యోగ శిక్షణ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. యోగతో దూరలవాట్లు చెడు వ్యసనాలు అరికట్టవచ్చని యోగా మానసిక ఏకాగ్రతను కల్పిస్తుందని గుర్తుం చేశారు.గ్రామ గ్రామాన ప్రతి ఒక్కఉ యోగా చేసి ఆరోగ్యవంతులుగా జీవించాలని ఆయన కోరారు.

## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి : సిడిపివో

**చేవెళ్ల, మార్చి 15 ప్రభాతవార్త :** మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని సిడిపివో శోభారాణి తెలి పారు. చేవెళ్ల మండల కేంద్రంలో మహిళా దినోత్స వం,పక్షవారోత్స వాలు నిర్వహించారు. అనంతరం అంగన్ వాడి టిచర్లకు, సూపర్‌వైజర్లకు ఆటలపోటీ లను సిడిపివో శోభారాణి నిర్వహించారు. అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశా రు.ఆమె మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొనే సమస్యలను మహిళలే దైర్యంగా ఉండి పరిష్కరించుకోవాలన్నారు. ఆడపిల్లల అందరూ కూడా ఉన్నతమైన చదువులు చదుకోవాలని తెలిపారు. మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకోవడా నికి ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంగన్ వాడి టీచర్ల, సూపర్ వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధాని మోదీ రోడ్‌షోకు తరలిన బిజెపి శ్రేణులు



మోదీ రోడ్‌షోకు బస్సుల్లో వెళ్తున్న బిజెపి నాయకులు

**ఘట్‌కేసర్, మారి ్చ 15, ప్రభాతవార్త:** మల్కాజ్‌గిరిలో శుక్రవారం సాయంత్రం జరిగిన ప్రధానమంత్రి నరేంద్రమోదీ రోడ్‌షోకు ఘట్‌కేసర్ నుంచి బిజెపి శ్రేణులు తరలివెళ్లారు. మున్సిపల్ అధ్యక్షులు విప్పర్ల హనుమాన్ ఆధ్వర్యంలో శివారెడ్డిగూడ దండ్లగడ్డ ప్రసన్నవీరాంజనేయ స్వామి హనుమాన్ దేవాలయ ఆవరణ నుంచి దాదాపు వంద మంది నాయకులు, కార్యకర్తలు బస్సుల్లో తరలివెళ్లారు. మోడీ..మోడీ అంటూ నినాదాలు చేస్తూ ఆయన రోడ్‌షోకు బయలుదేరారు. ఈకార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కంభ ం లక్ష్మారెడ్డి, సీబీఎఫ్‌సీ సభ్యులు కొమ్మిడి మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ ప్రధానకార్యదర్శి గుండ్ల రామతీర్థ, నాయకులు పల్లె మధుసూధన్‌గౌడ్, చుక్కల రవిశంకర్, మెడబోయిన నరేశ్, సిద్ధిరాజు, వీరేశం, మంగు రాధిక, చంద్రకాంత్‌యాదవ్, కొన్నె మాధవి, విక్రాంత్‌రెడ్డి, బద్దం హరికృష్ణ, శరత్, సురేంద్ర, ఉదయ్, పవన్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రావు, జైపాల్‌రెడ్డి తదితరులు రోడ్‌షోకు వెళ్లారు. ఘట్‌కేసర్ మండలంలోని వివిధ గ్రామాల నుంచి మండలశాఖ అధ్యక్షులు చలువాది ప్రవీణ్‌రావు ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ప్రధాని రోడ్‌షోకు వెళ్లారు.

## విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎంఈఓ రాంరెడ్డి

**కొడంగల్,మార్చి 15ప్రభాతవార్త** పట్టణంలోని జిసిపిఎస్,బాలాజీనగర్ 5వ తరగతి విద్యార్థులను పాఠశాల విద్యార్థులు శుక్రవారం ఘనంగా వీడ్కోలు పలికారు.పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావే శంలో ఎంఈఓ రాంరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు చిన్నప్పటి నుంచే లక్ష్యం పెట్టుకొని చదువుకోవాలని అన్నారు.ప్రధానంగా క్రమశిక్షణతో ఉండాలని ఆయన సలహా ఇచ్చారు.ఆయా పాఠశాలల ప్రధానోపాద్యాయులు రాములు, పరమేశ్వరమ్మ అద్యక్షతన నిర్వహించిన వీడ్కోలు సమావేశంలో విద్యార్థులు తమ అనుభవాలను పంచుకున్నారు.అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్య క్రమాలు అందరిని అలరించాయి.సమావేశంలో ఉపాద్యాయులు అబ్దుల్‌హక్,వెంకటేశం,సాలిభాయి,సుహాసిని,శ్రీనివాస్‌రెడ్డి,సబీహాబేగం, నసీం బేగం,దీపిక తదితరులు పాల్గొన్నారు.

### క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలి

ఒక సర్వే ప్రకారం కొవిడ్ మహమ్మారి తర్వాత దాదాపు ప్రతి ఇద్దరు భారతీయులలో ఒకరు వ్యాయామాలు చేయడానికి ఎక్కువ సమయాన్ని వెచ్చిస్తున్నారు. బలం మరియు ఓర్పు మెరుగుదల వంటి అనేక ప్రయోజనాలను సాధారణ వ్యాయామం అందిస్తుంది. అలాగే సమ తుల్య ఆహారాన్ని తీసుకోవడం కూడా అంతే ముఖ్యమైనది.క్రమం తప్పకుండా వ్యాయామం చేసేవారికి ప్రోటిన్ కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లు మరియు ఆరోగ్యకరమైన కొవ్వులు తగినంతగా ఉండేలా చూసుకోవడం చాలా ముఖ్యం. ఉపయోగకరమైన ఆహారంలో బాదం ఒకటి. ప్రోటీన్ ఆరోగ్యకరమైన కొవ్వులు మరియు యాంటీఆక్సిడెంట్ విటమిన్ ఇయొక్క గొప్ప మూలంబాదం.

# శ్రీశైల క్షేత్రానికి పాదయాత్రగా తరలిన భక్తులు



శ్రీమహదేవుని ఆలయ ఆవరణలో భక్తులకు ప్రవచనాలు అందిస్తున్న మఠాధిపతులు

**కొడంగల్,మార్చి 15ప్రభాతవార్త** నారాయణ్‌ఖేడ్,సంగారెడ్డి పరిసర గ్రామాల ప్రజలు,భక్తులు గత మూడు రోజుల క్రితం శ్రీశైల పుణ్యక్షేత్రానికి పాదయాత్రను ప్రారంబించారు.శుక్రవారం కొడంగల్ పట్టణంలోని శ్రీమహదేవుని ఆలయానికి చేరుకొని ఆలయ ఆవరణలో కొంత సమయం విశ్రాంతి తీసుకున్నారు.హిరేమఠ్ ధనాసిరి మఠాధిపతులు శ్రీవీరేశ్వర శివాచార్యుల అద్వర్యంలో పాదయాత్రగా బయలుదేరినట్లు భక్తులు తెలిపారు.ప్రతి ఏడాది మహాశివరాత్రి పర్వదినం అనంతరం వచ్చే బుధవారం రోజు పాదయాత్ర ప్రారంబిస్తామని తెలిపారు.సంగారెడ్డి,నారాయణ్‌ఖేడ్, మొగంపల్లి తదితర పరిసర గ్రామాల ప్రజలు సుమారు ఏనిమిది వందల మందికి పైగా ప్రతి ఏడాది పాదయాత్రగా బయలుదేరుతారు.ఈ సందర్బంగా మహదేవుని ఆలయ అవరణలో శ్రీవీరేశ్వర శివాచార్యుల స్వామివారు భక్తులకు ప్రవచనాలు అందిస్తు పుణ్యక్షేత్రానికి పాదయాత్రగా బయలుదేరడం ఆరోగ్యంగా ఉండేందుకు అస్కారం ఉంటుందని అన్నారు.ఏడాదిలో 15 రోజుల పాటు నడక సాగించడంతో మనసు ఉల్లాసంగా ఉంటుందని,మానసిక ప్రశాంతత పొందతూ కొంత సమయం గడపడంతో సమస్యలు దూరమైయ్యేందుకు అస్కారం ఉంటుందని అన్నారు.భక్తితో ఏదైనా సాధించవచ్చని,నిర్మలమైన మనస్సుతో భగవంతుడిని అరాధిస్తే చింతలు దూరమవుతాయని అన్నారు.అనంతరం పాదయాత్రగా బయలుదేరుతూ మండల పరిధిలోని పర్సాపూర్ గ్రామశివారులో వెలసిన శివాలయ ఆవరణలో మధ్యాహ్నం బస చేశారు.ఈ సందర్బంగా గ్రామ మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి పాదయాత్ర చేస్తున్న భక్తులకు భోజనే,నీటి వసతులు కల్పిస్తూ టెంట్లు వేయించగా కొద్ది సేపు విశ్రాంతి తీసుకున్నారు.ఆలయ అవరణలో భజనలు చేస్తు దేవ దేవుడి నామస్మరణ చేపట్టారు.ప్రతి రోజు 30-40 కిలోమీటర్ల మేర పాదయాత్ర కొనసాగుతుందని,ప్రధాన ఆలయాల్లో రాత్రి బస చేస్తు 15 రోజుల్లో శ్రీశైలం పుణ్యక్షేత్రానికి చేరుకుంటామని తెలిపారు.

# మూడుచింతలపల్లిలో కల్యాణలక్ష్మి,షాదీముబారక్ చెక్కుల పంపిణీ

**మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి**

**ప్రోటోకాల్ సమస్య..బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల నాయకుల రభస**

**శామీర్‌పేట, మార్చి 15, ప్రభాతవార్త**

మూడుచింతలపల్లి మండల కేంద్రంలో కల్యాణలక్ష్మి,షాదిముబారక్ చెక్కులను మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే మల్లారెడ్డితో పాటు మూడు చింతలపల్లి జడ్పీటిసి ఎస్.హరివర్ధన్‌రెడ్డి, ఎంపిపి వి.హారికమురళీగౌడ్, వైస్‌ఎంపిపి శ్రీనివాస్‌రెడ్డి, మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్‌లు పాల్గొని లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. మూడు చింతలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 21మందికి కల్యాణలక్ష్మి, షాదిముబారక్ చెక్కులను వారు పాల్గొని పంపిణీ చేశారు. మూడుచింతలపల్లి మండల తహసీల్దార్ వెంకట నర్సింహ్మారెడ్డి చెక్కుల పంపణీకి ఏర్పాట్లు చేశారు. అయితే ఎంసిపల్లి మండలంలో జరిగిన ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకులు పాల్గొనటం, అధికారిక చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ప్రోటోకాల్ సమస్య ఏర్పడి ఇరు పార్టీల నాయకుల మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. కాంగ్రెస్, బిఆర్ఎస్ నాయకుల మధ్య చెక్కుల పంపిణీ కార్యక్రమం రసాబసాగ మారింది. అధికారిక కార్యక్రమంలో పార్టీల నాయకులు ఎలా వేధికపై ఉంటారని బిఆర్ఎస్, కాంగ్రెస్ నాయకులు మధ్య విభేధాలు ఏర్పడి భగ్గుమన్నాయి. అయితే మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేశ్‌యాదవ్ పాల్గొనటంతో బిఆర్ఎస్‌కు చెందిన రాగిడి లక్ష్మారెడ్డిని కూడ వేధిక మీదకు పిలవాలంటూ బిఆర్ఎస్ నాయకులు పట్టుబట్టటంతో కాంగ్రెస్ నాయకులతో పాటు బిఆర్ఎస్ నాయకులను కూడ పాల్గొనటానికి అవకాశం కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు మండల అధ్యక్షులు, ఆయా పార్టీలకు చెందిన పలువురు నాయకులు, లబ్దిదారులు, తదితరులు పాల్గొన్నారు.



మూడుచింతలపల్లిలో కల్యాణలక్ష్మి చెక్కులను లబ్దిదారులకు అందజేసిన మేడ్చల్ ఎమ్మెల్యే సిహెచ్ మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి,జడ్పీటిసి, నాయకులు



శ్రీవారి ఆలయంలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ఎంపీపీ తదితరులు

## శ్రీవారి ఆలయంలో ఎంపీపీ

**కొడంగల్,మార్చి 15ప్రభాతవార్త** కొడంగల్ పట్టణంలోని శ్రీమహాలక్ష్మి వేంకటేశ్వర స్వామి ఆలయంలో కొడంగల్ ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.శుక్రవారం ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్‌తో పాటు పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త,మురారి వశిష్ట,లోకూర్తి జయతీర్థాచారీ, నందారం శ్రీనివాస్,నందారం రత్నం తదితరులు స్వామివారికి ప్రతే ్యక పూజలు నిర్వహించారు.ఎంపీపీ ముద్దప్ప దేశ్‌ముఖ్ జన్మదినం కావడంతో ఆయనను ఆలయ ధర్మకర్తలు,పీఏసీఎస్ అద్యక్షులు కట్కం శివకుమార్‌గుప్త తదితరులు శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అంతకుముందు కొడంగల్ మండల పరిధిలోని మైసమ్మ తండాలో వెలసిన అడివిల మైసమ్మ జాతర ఉత్సవాల్లో ఎంపీపీ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా తాజా మాజీ సర్పంచ్‌లు వెంకట్‌రెడ్డి,శంకర్‌నాయక్ తదితరులున్నారు.

## 32 కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కుల అందజేత

**ఘట్‌కేసర్, మార్చి 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను ప్రజాప్రతినిధులు పంపిణీ చేశారు. ఘట్‌కేసర్ మండలానికి మంజూరు చేసిన 32 కెఎల్, ఎస్‌ఎం చెక్కులను ఆయా గ్రామాల లబ్ధిదారులకు మేడ్చల్ జడ్పీచైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు ఎంపిటిసిల చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఎంపిటిసి సభ్యులు పులకంటి భాస్కర్‌రెడ్డి, బొడ్డు వినోద, మున్సిపల్ వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, నాయబ్ తహశీల్దార్ సందీప్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎంపిటిసి కందుల కుమార్, నాయకులు పాల్గొన్నారు.

## కెఎల్, ఎస్‌ఎం లబ్దిదారులకు ఎమ్మెల్యే చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్, మార్చి 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ పురపాలక సంఘం ఆవరణ లో శుక్రవారం మేడ్చల్ శాసనసభ్యులు చామకూర మల్లారెడ్డి కెఎల్, ఎస్‌ఎం లబ్దిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. మున్సిపాలిటీకి మంజూరైన 15 కళ్యాణలక్ష్మి, షాదీముభారక్ చెక్కులను ఆయన స్థానిక ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా అందజేశారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన కళ్యాణలక్ష్మి, షాదీ ముభారక్ పథకం ద్వారా పేదంటి ఆడబిడ్డకు వివాహ ం చేసిన తల్లిదం డ్రులకు ప్రభుత్వం ద్వారా రూ.1,00,116లు ఆర్థిక సాయంగా అందు తుందని మల్లారెడ్డి తెలిపారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి.సాబేర్‌ఆలీ, వైఎస్‌చైర్మన్ పలుగుల మాధవరెడ్డి, కౌన్సిలర్లు చందుపట్ల వెంకట్‌రెడ్డి, కొమ్మగోని రమాదేవి, బొక్క సంగీత, బండారి అంజనేయులు, బేతాల నర్సింగ్‌రావు, కుతాడి రవీందర్, కీసరగుట్ట డైరక్టర్ ఎంపాల సుధాకర్‌రెడ్డి, మున్సిపల్ బీఆర్ఎస్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్‌గౌడ్, మాజీ ఎంపిటిసి చిల్కూరి గోపాల్‌రెడ్డి, కీసరగుట్ట మాజీ డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

### ఎయిడ్స్‌పై విద్యార్థులు అవగాహన కల్గిఉండాలి

**ఘట్‌కేసర్, మార్చి 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలం వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ ్వవిద్యాలయంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఎయిడ్స్ పై అవగాహన కల్పించారు. తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సొసైటీ అదనపు స ంచాలకులు డాక్టర్ పి.ప్రసాద్, కాకతీయ విశ్వవిద్యాలయం రిటైర్డ్ ప్రొఫెసర్ నరసింహారావు, హైదరాబాద్ టిసిఎసిఎస్ యువజన వ్యవహారాల సహాయ సంచాలకులు జి.రమేశ్‌లు విచ్చేసి ఎన్ ఎస్ఎస్ అధికారులతో కలిసి ప్రారంభించారు. ఏయూ ఇంజనీరింగ్ డీన్ డాక్టర్ వి.విజయ్‌కుమార్, ఎన్ఎస్ఎస్ కార్యక్రమం సమన్వయకర్త డాక్టర్ చెన్నకేశ్ మల్లేశలు కార్యక్రమాన్ని నిర్వహించగా అతిథులు హెచ్ఐవి ఎయి డ్స్‌పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. క్లబ్ స్టూడెంట్ బ్రాండ్ అంబాసిడర్స్ ఎం. సింధూ, డి.మనీషాలు ఉత్తమ ప్రతిభ కనబరిచగా వారికి ప్రశంసా పత్రాలను అందజేసి అభినందించారు. ఏయూ ఎన్ఎస్ఎస్ నాలుగు యూనిట్ల కార్యక్రమం అధికారులు డాక్టర్ పి.నవీన్, చిన్ని శ్రీని వాస్‌రావు, మధుకర్, జి.కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## భారీ బందోబస్తు మధ్య కవితను ఢిల్లీకి తరలించిన ఈడి అధికారులు

**శంషాబాద్, మార్చి15,ప్రభాతవార్త :** లిక్కర్ కేసులో ఈడి అధికారులు అరెస్ట్ చేసిన టిఆర్ఎస్‌పార్టీ ఎమ్మెల్సీ కవితను ఎట్టకేలకు అధికారులు ఢిల్లీకి తరలించారు. ఢిల్లీ లిక్కర్ కేసులో గత రెండు సంవత్సరాలుగా ఆరోపణలు ఎదుర్కొంటున్న మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ కూతురు కవితను శుక్రవారం ఈడి అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. శుక్రవారం తెల్లవారుజాము నుంచి ఆమె నివాసగృహంతో పాటు మరి కొన్ని చోట్ల సోదాలు నిర్వహించిన అధికారులు సాయంత్రం ఆమెను అరెస్ట్ చేసినట్లు అధికారికంగా ప్రకటించారు. టిఆర్ఎస్ పార్టీ నాయకుల ఆందోళన మధ్య ఆమెను నివాస గృహం నుంచి వాహనంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు తరలించారు. హైదరాబా ద నుంచి ఆమెను వాహనంలో శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు తరలిస్తుండగా మార్గ మధ్యలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రోడ్లపైకి రాకుండా పోలీసులు భారీ బందో బస్తు ఏర్పాటు చేశారు. రోప్ పార్టీలను ఏర్పాటు చేసి టిఆర్ఎస్ కార్యకర్తలు రోడ్లపైకి రాకుండా అడ్డుకున్నారు. విమానాశ్రయానికి చేరుకున్న తర్వాత నాలుగో గేటు నుంచి ఆమెను ఎయిర్‌పోర్టులోకి తీసుకెళ్లారు.

### ఘట్‌కేసర్ ఎంపిఓగా రవి.. నందకిషోర్ కీసరకు బదిలీ

**ఘట్‌కేసర్, మార్చి 15, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండల పంచాయతీ అధికారి (ఎంపిఓ)గా రవి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ 2 సంవత్సరాల 2 నెలల పాటు ఎంపిఓగా విధులు నిర్వహించిన నందకిషోర్ కీసరకు బదిలీపై వెళ్లారు. మూడుచింతలపల్లి మండలం నుంచి రవి ఘ ట్‌కేసర్ ఎంపిఓగా బదిలీపై వచ్చారు.

### పది వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

**కొడంగల్, మార్చి 15ప్రభాతవార్త** 10వ తరగతి వార్షిక పరీక్షల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని పాఠశాల ప్రధానోపాదా ్యయురాలు శ్యామలమ్మ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రావులపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.

ఈ సందర్బంగా అమె మాట్లాడుతు 10వ తరగతి విద్యార్థులు జరుగబోయే పరీక్షల్లో మంచిగా చదివి వందశాతం ఉత్తీర్ణ సాధించి పాఠశాలకు మంచి కీర్తిని తీసుకొనిరావాలని,భవిష్యతులో సమాజానికి పాటుపడాలని అన్నారు.ఈ సందర్బంగా విద్యార్థులు వారి యొక్క అనుభవాలు, అభిప్రాయాలు తెలియజేశారు. కార్య క్రమంలో ఉపాద్యాయులు అనంతలక్ష్మీ, వెంకటేశం, ముత్యప్ప,అశోక్‌కుమార్,గీతా,నరేందర్,శ్రీవాణీ,అంజ్యానాయక్,శుక్లాదేవి,భ్రమరాంభ,శ్రీనివాస్,శంకర్‌లు పాల్గొన్నారు.

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)**
**ABR.CF.No: 434 OF 2022**

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, SANTHOSH NAGAR BRANCH, represented by its Foreman/Branch Manager. ....Disputant
and
Mr.E.Joseph & Others ......OPPONENTS

**3.** Mrs. Vattamala Beena W/o V.Biju Joseph, Dob:11/02/1981, Occ: Correspondent, M/s.ST Mary's Educational Society, 6-45/23, Sy. No:540, Madgul Vill & Mandal, Ranga Reddy- 509327. R/o H.No.6-56/4, Madgul Vill & Mandal, Ranga Reddy District- 509327.Mob.No. 9505083020.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.2,66,672/- (Rupees Two Lakhs Sixty Six Thousand Six Hundred Seventy Two only) same is posted to **04/04/2024** to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 pm If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will beheard and decided exparte.

**// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**
**Sd/- FOREMAN / SR. BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**
Hyderabad
Date:

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)**
**ABR.CF.No: 436 OF 2022**

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED, SANTHOSH NAGAR BRANCH, represented by its Foreman / Branch Manager. ......Disputant
and
Mr.P.Sai Kumar & Others ....OPPONENTS

**4.** Mr.Mangali Sai Kumar S/o M.Ramesh, DOB:13/11/1993, Occ: Property Holder, H No.1-22, Nandigama (V), Nandigama (M), Ranga Reddy District-509228., R?O H.No:2-66, Nandigama (V), Nandigama (M), Ranga Reddy District-509228. Mob.No.9951525173.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.1,85,497/- (Rupees One Lakh Eighty Five Thousand Four Hundred Ninety Seven only) same is posted to **04/04/2024** to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 pm If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will beheard and decided exparte.

**// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**
**Sd/- FOREMAN / SR. BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**
Hyderabad
Date:

**BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR, HYDERABAD (SOUTH)**
**ABR.CF.No: 44 OF 2023**

BETWEEN:-
M/S MARGADARSI CHIT FUND PRIVATE LIMITED,SANTHOSH NAGAR BRANCH, represented by its Foreman/Branch Manager. ....Disputant
and
Mr.D.Ravi Kumar & Others...OPPONENTS

**1.** Mr.Derangula Ravi Kumar S/o D.Sathaiah, DOB:05/10/1984, Occ: Proprietor, M/s.Aapha Water Plant, R/o H.No.4-66, Polkampally, Ibrahimpatnam, Ranga Reddy District- 510505.Mob. No.9398032645.
Previous Add:H.No.1E,Saraswathipuram, Ibrahimpatnam, Balaji Nagar, Badangpet, R.R.Dist.
**2.** Mr.Derangula Narsimha S/o D.Laxmaiah, DoB:03/05/1979, Occ: Proprietor, M/s.SLNS Developers, R/o H.No.2-20, Polkampally, Ibrahimpatnam, Randa Reddy District-501508.Mob. No.9666207615.
Previous R/o Add: P.No.25, H.No.8-7-5/C/25, Shiridi Sai Nagar, Hasthinapuram, Hyderabad
**6.** Mr.Derangula Sathaiah, S/o Not Known, A/a 65 Years, R/o H.No.4-66, Polkampally, Ibrahimpatnam, Ranga Reddy District-501508.
**7.** Mr.Derangula Jangaiah, S/o Derangula Sathaiah, A/a 40 Years, R/o H.No.4-46, Polkampally, Ibrahimpatnam, Ranga Reddy District-501508.

Please take notice that the above dispute is filed against you for recovery of Rs.74,321/- (Rupees Seventy Four Thousand Three Hundred Twenty One only) same is posted to **04/04/2024** to your appearance before the Office of Deputy Registrar of Chits Arbitrator, HYDERABAD (SOUTH) at 03:00 pm If you fail to attend the Office of Deputy Registrar of Chits / Arbitrator on that day the matter will beheard and decided exparte.

**// BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS/ARBITRATOR //**
**Sd/- FOREMAN / SR. BRANCH MANAGER FOR DISPUTANT COMPANY**
Hyderabad
Date:



పదవి విరమణ సందర్భంగా సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

## సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకీలకం

**పదవి విరమణ కార్యక్రమంలో ఎంఈఓ రాంరెడ్డి**

**బొంరాస్‌పేట్,మార్చి15,ప్రభాతవార్త :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బొంరాస్‌పేట్ ఎచ్‌ఎంగా విధులు నిర్వహించిన పాపిరెడ్డి పదవి విరమణ కార్యక్రమం ముఖ్య అతిథిగా ఎంఈఓ రాంరెడ్డి,వివిధ పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్రకీలకం అని విద్యార్థులభవిష్యత్‌ను గొప్పగా తీర్చిదిద్దడంలో తల్లిదండ్రులకంటే ఉపాధ్యాయుల పాత్ర చాలా గొప్పదని అన్నారు.విధి నిర్వహణలో విద్యార్థుల ఉన్నత విద్యావంతులను చేయడంతోపాటు పాఠశాల అభివృద్ధికై అంకితభావంతో పాపిరెడ్డి ఎంతో కృషిచేశారని అన్నారు.విద్యార్థులు కష్టపడి చదవడం వలన ఉన్నత స్థితికి చేరుకుంటారని తాను కూడా కష్టపడి చదవడంతోనేఈ రోజు ఈ స్థానంలో ఉన్నట్లు రాంరెడ్డి విద్యార్థులకు సూచించారు.విద్యార్థులచే వివిధ సంస్కృతిక కార్యక్రమాలు,నృత్యాలును ఉపాధ్యాయులు నిర్వహించారు. అనంతరం గజమాలశాలువలతో ఉపాధ్యాయబృందం రాంరెడ్డి దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, యునియన్ నాయకులు,వివిధ పార్టీల నాయకులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్‌లు మత సామరస్యానికి ప్రతీకలు



రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులతో గంప వెంకటేష్

**కడ్తాల్,మార్చి 15 ప్రభాతవార్త :** ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీకలని ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా డిసిసిబి డైరెక్టర్, పిఎసిఎస్ అధ్యక్షుడు గంప వెంకటేష్ గుప్త అన్నారు. కడ్తాల్ మండల కేంద్రంలోని మస్జిద్ ఖుబాలో గౌస్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు వెంకటేష్ గుప్త, మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి, ఎంపిటిసి సభ్యులు గూడూరు శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఉపవాస దీక్షలను విరమించిన అనంతరం గౌస్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు మహేష్, శ్రీను, మసీద్ కమిటి అధ్యక్షుడు అబ్దుల్ రవూఫ్, ఉపాధ్యక్షుడు జావిద్, జహంగీర్ అలీ, ఇర్షాద్ తదితరులు పాల్గొన్నారు.

## స్పీకర్ వీడియోను మార్ఫింగ్ చేసిన వ్యక్తిపై కేసు

**వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ కోటిరెడ్డి**

**తాండూరు, మార్చి 15, ప్రభాతవార్త :** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పాత వీడియోను మార్ఫింగ్ చేసి కొత్త వీడియోగా సృష్టించి సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేయడం జరిగిందని వికారాబాద్ జిల్లా ఎస్పీ కోటిరెడ్డి శుక్రవారం ఓ ప్రకటనలో మీడియాకు వెల్లడించారు. మార్ఫింగ్ చేసిన వీడియోపై ఆయన అభిమానులు వికారాబాద్ పట్టణ పోలీస్టేషన్‌లో ఫిర్యాదు చేయడం జరిగిందని వివరించారు. ఈ మేరకు విచారణ జరపగా గతంలో ఓ సంఘటన విషయంలో స్పీకర్ ప్రసాద్‌కుమార్ సెల్ ఫోన్‌లో మాట్లాడుతున్న పాత వీడియోను శంకర్ అనే వ్యక్తి కొత్తగా ఇప్పుడే మాట్లాడినట్లు సృష్టించి తన యూట్యూబ్ ఛానల్‌లో, సోషల్ మీడియాలో పోస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. ఈ విషయంపై ఫిర్యాదు రావడంతో కేసు నమోదు చేసినట్లు వివరించారు. జిల్లాలో ఎవరైనా సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు మార్ఫింగ్ చేసినా, ఇతరుల మనోభావాలు దెబ్బతీసేలా మాట్లాడినా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించినా, ఇతర మతస్థులను కించ పరిచేలా మాట్లాడినా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ నంద్యాల కోటిరెడ్డి హెచ్చరించారు.

## హలీం ప్లేట్‌పై గొడవ..నలుగురిపై కేసు

**ఘట్‌కేసర్, మార్చి 15, ప్రభాతవార్త:** హలీం తినే సమయంలో అదనపు ప్లేట్ కావాలని గొడవ చేసి హోటల్ సిబ్బందిపై దాడి చేసిన నలుగురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ ఎస్.సైదులు తెలిపారు. అవుషాపూర్‌లోని గురువారం రాత్రి 10 గంటల సమయంలో గ్రామంలోని తీన్మార్ హోటల్ వద్ద హలీం తినడానికి వచ్చిన నలుగురు యువకులు ఎక్స్‌ట్రా ప్లాస్టిక్ కప్ కావాలని సిబ్బందితో గొడవపడ్డారు. అవుషాపూర్‌కు చెందిన మణిదీప్, అఖిల్, అవినాష్, అనుదీప్‌లు ప్లాస్టిక్ కప్ కోసం మాటమాట పెరిగి ఆగ్రహంతో హోటల్ సిబ్బందిపై దాడి చేయగా వారు గాయపడ్డారు. దీంతో హోటల్ యాజమాని పోలీసులకు ఫిర్యాదు చేయగా విచారణ జరిపి మణిదీప్, అవినాష్, అఖిల్, అనుదీప్‌లపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ సైదులు తెలిపారు.

## స్పీకర్‌ను విమర్శించే స్థాయి బీఆర్ఎస్ నాయకులకు లేదు : వహిద్‌మియా

**కోట్‌పల్లి, మార్చి 15, ప్రభాతవార్త;** బిఆర్ఎస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర సభాపతి గడ్డం ప్రసాద్‌కుమార్‌ను విమర్శించే అంతమీ స్థాయి కాదని కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాహిద్‌మియా అన్నారు. శుక్రవారం నాడు అయన మాట్లాడారు. ప్రసాద్‌కుమార్‌మచ్చలేని మహపుర్షుడన్నారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు గత పది సంవత్సరాలు ప్రతి పక్షంలో ఉండి పోరాడడం జరిగిందని ఇప్పుడు ప్రతి పక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెరువులో నుండి చెపలు గడ్డ మీద పడితే ఎట్లా కొట్టుకుంటుందో ఆ విధముగా ప్రతి పక్షం నాయకులు కాలు చేతులు కోట్టుకుంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో కలుస్తాము అన్నికే సిగ్గ శరం ఉండాలే అని అన్నారు. మేము గత పది సంవత్సరాలు మా నాయకుడు కానీ మేము మా కార్యకర్తలము కానీ మీ పార్టీ వైపు తొంగి చూడలేదన్నారు. మరి మీకు సిగ్గ శరం లజ్జవుందా లేదా అన్నారు. గత పది సంవత్సరాలు బీఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేయని పనిని మా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మూడు నెలలో చేసి చూపించిన నాయకుడన్నారు. అన్ని వర్గాల వారిని సమన్వయ చేస్తున్నాడన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేదలకు డబుల్ బెడ్‌రూం ఇస్తా అని ప్రజలను మోసం చేశారన్నారు. అదే విధంగా రైతులకు రుణమాఫీ రూ, 1 లక్ష రూపాయాలు చేస్తానని చేయలేదన్నారు. మైనార్టీలకు 12, శాతం రిజర్వేషన్ ఇస్తామని ఇవ్వలేదన్నారు. ప్రజలను నమ్మించి రాష్ట్రని దోచుకున్నారన్నారు. ఇప్పుడు ఫామ్‌హౌస్ కెళ్ళి బైటకి రాలేదన్నారు. మా ముఖ్యమంత్రి ప్రజల కోసం 24, గంటలో 18, గంటలు ప్రజల కోసమే పని చేసి చూపిస్తున్న అసలైన నాయకుడన్నారు. బిఆర్ఎస్ పార్టీ నాయకుల్లారా డీల్లీలో పైరవీలు చేసి ఎంపీ టికేట్ తెచ్చుకుందాం అని చూస్తున్నారన్నారు. కానీ మేము కార్యకర్తలము హైకమాండ్‌తో మనవి చేయుచున్నాము స్వార్థపరులకు దగ్గరకు రానియకండి మీకు చేతులు జోడించి చెప్తున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ క్యాండెట్‌లకు ఒడించడానికే శాయశక్తులా ప్రయత్నం చేసినారన్నారు. కానీ వాల పప్పులు ఉండకలేవని అయన పేర్కొన్నారు.

### పరిగి డిసిఎంఎస్ మేనేజర్‌గా వెంకటయ్య



**పరిగి, మార్చి 15, ప్రభాతవార్త** డిసిఎంఎస్ వికారాబాద్ జిల్లా పరిగి బ్రాంచ్ ఇన్‌చార్జి మేనేజర్‌గా దోమ వెంకటయ్య నియమితు లైయ్యారు. ఇక్కడ పనిచేసిన మేనేజర్ వెంకటరమణారెడ్డి మేడ్చల్‌కు బదిలీపై వెళ్లారు. తాండూర్‌లో సేల్స్‌మేన్‌గా పని చేస్తున్న దోమ వెంకటయ్య పదోన్నతిపై పరిగి డిసిఎంఎస్ మేనేజర్‌గా వచ్చారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి బ్రాంచ్‌ను అన్నివిధాల అభివృద్ధి చేస్తామ న్నారు.

## శ్రీనివాసులు గూడలో బిఆర్ఎస్ ఖాళీ

### కారు దిగి కాంగ్రెస్‌లోకి భారీ వలసలు



ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**నందిగామ, మార్చి 15, ప్రభాతవార్త** నందిగామ మండలం శ్రీనివాసులు గూడలో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది. శ్రీనివాసులుగూడ తాజా మాజీ సర్పంచ్ చంద్రారెడ్డితోపాటు ఆయన అనుచరగణం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుమారు 40మందికిపైగా బిఆర్ఎస్‌పార్టీని వీడి కాంగ్రెస్‌పార్టీలోని వచ్చిన వారందరికీ ఎమ్మెల్యే శంకర్ కాంగ్రెస్ కాండువాలువేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో గోపాల్‌రెడ్డి కుమ్మరి కిష్టయ్య పూల లక్ష్మయ్య జన్మల జంగయ్య శ్రీనివాస్ శ్రీధర్ శ్రీనివాస్‌రెడ్డి బుచ్చిరెడ్డి ఎల్ సంజీవరెడ్డి హహేందర్‌రెడ్డి కుమ్మరియాదయ్య నర్సింలు జె కిష్టయ్య అనిల్‌గౌడ్ గోపాల్ జెలింగం చాకలి సత్తయ్య వడ్డ వెంకటయ్య భాస్కర్ శ్రీనివాస్ కుమ్మరి అంజయ్య నర్సింలు చాకలి నగేష్ శివగౌడ్ లు ఉన్నారు.

## ప్రధాని విజయసంకల్ప రోడ్ షోకు వెళ్లిన మండల బిజెపి నాయకులు



రోడ్‌షోకు తరలివెళ్లిన నాయకులు

**నవాబుపేట, మార్చి 15, ప్రభాతవార్త** శుక్రవారం నగరంలోని మల్కాజిగిరి లోకసభ నియోజకవర్గం అభ్యర్థి ఈటల రాజేందర్‌కి మద్దతుగా కేంద్రమంత్రి బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి అధ్యక్షతన కొనసాగే సంకల్పయాత్ర మిర్యాలగూడ నుంచి మల్కాజిగిరి ఎక్స్‌రోడ్డు వరకు జరగబోయే ఈ యాత్రలో పాల్గొనేందుకు మండల నాయకులు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో బిజెపి వికారాబాద్ జిల్లా కార్యదర్శి సారా జగన్ మండల నాయకులు సీనియర్ నాయకులు నర్సింహచారి శ్రీధర్ రావు లక్ష్మణ్ రాము మహేందర్‌రెడ్డి మణికంఠరెడ్డి వేణుగోపాల్ ప్రభాకర్ చారి మానయ్య అంజయ్య కిష్టయ్య తదితరులు ఉన్నారు.

## ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన తలకొండపల్లి జర్నలిస్టులు



శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన దృశ్యం

**తలకొండపల్లి, మార్చి 15, ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా నియమితులైన శ్రీనివాస్‌రెడ్డిని శుక్రవారం తలకొండపల్లి మండలం జర్నలిస్టు నాయకులు కలవడం జరిగింది. టియూడబ్ల్యూజే రంగారెడ్డిజిల్లా అధ్యక్షులు శ్రీకాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ప్రెస్‌క్లబ్‌లో అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డికలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి వారితో మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలపరిష్కారం కోసం కృషి చేయనున్నట్లు ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఆయను కలిసినవారిలో జిల్లా అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి తలకొండపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు దరువుల శంకర్ ప్రధాన కార్యదర్శి చప్పిడి తిరుపతి కమిటీ సభ్యులు తక్కెళ్లపల్లి రాజేందర్ ఉన్నారు.

## గ్రామస్తుల ట్యాక్సులన్నీ చెల్లించిన చిన్నగోల్కొండ మాజీ సర్పంచ్ పద్మావతిఅనంతరెడ్డి



**శంషాబాద్, మార్చి 15, ప్రభాతవార్త** 2023-24 ఆర్ధిక సంవత్సరం ముగుస్తుండడంతో చిన్నగోల్కొండ గ్రామ తాజామాజీ సర్పంచ్ గుర్రం పద్మావతి అనం తరెడ్డి గ్రామంలోని 100శాతం ఇంటిపన్నులు చెల్లించి జిల్లాలో ఆదర్శంగా నిలిచారు. గత గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గ్రామంలోని ప్రతి ఒక్కరి ఇంటి ట్యాక్సులను తానే చెల్లిస్తానని ఇచ్చిన వాగ్ధానం మేరకు ఐదు సంవత్సరాల పాటు సర్పంచ్ పన్నులు చెల్లిస్తూ వచ్చారు. ప్రస్తుతం సర్పంచ్ పదవి కాలం తీరిపోయినప్పటికీ ఇచ్చిన వాగ్దానం మేరకు ఈ ఆర్ధిక సంవత్సరం కూడా 100 శాతం ట్యాక్సులను పద్మావతి అనంతరెడ్డి చెల్లించారు.
శంషాబాద్ మండల పంచాయతీ అధికారి ఉషాకిరణ్‌రెడ్డి, గ్రామ కార్యదర్శి నాగేష్, కారోబార్‌బాబు సమక్షంలో 100శాతం ట్యాక్సులు చెల్లించి జిల్లాలో అందరికీ ఆద ర్శంగా నిలిచారు. గ్రామంలో 100శాతం ట్యాక్సులు చెల్లించడం పట్ల పంచా యతీ అధికారి పద్మావతి అనంతరెడ్డిని అభినందించారు. గ్రామ అభివృద్ధికి గ్రామస్తులపై ఆయనకున్న ప్రేమ అభిమానానికి ఇదే నిదర్శనం అని పేర్కొన్నారు.



హనుమాన్ గుడి అభివృద్ధికి విరాళం అందజేస్తున్న దృశ్యం

## ఆంజనేయస్వామి గుడి అభివృద్ధికి విరాళం

**తలకొండపల్లి, మార్చి 15, ప్రభాతవార్త** మెదక్‌పల్లి శ్రీ ఆంజనేయ స్వామి దేవస్థానం గుడిగోపురం కోసం 5000 వేల రూపాయలు అందించారు. అందజేసిన వారిలో గడ్డమీదితండా సర్పంచ్ ఈశ్వర్ నాయక్, అంతేకాకుండా బల్సులపల్లి సర్పంచ్ దశరథ్ నాయక్ 20 సిమెంట్ సంచులు అందజేశారు.
అదేవిధంగా బానావత్ చందు చారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ భీమ్‌లాల్ తన వంతు సాయంగా హనుమాన్‌గుడి అభివృద్ధికి పదివేల రూపాయలు గడ్డమీదితండా మాజీ ఉపసర్పంచ్ శేశ్యానాయక్‌కు అందజేశారు.

### ఎమ్మెల్యే శంకర్‌కు జడ్పిటిసి శుభాకాంక్షలు

**కేశంపేట, మార్చి 15, ప్రభాతవార్త** షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కు కేశంపేట జడ్పిటిసి విశాలశ్రవణ్‌రెడ్డి శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో శంకర్‌ను ప్రత్యేకంగా కలిసి శాలువాతో సన్మానించి పూల బొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీటిసితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



స్వయం పరిపాన దినోత్సవంలో పాల్గొన్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

**బొంరాస్‌పేట, ఫిబ్రవరి15, ప్రభాతవార్త :** దుద్యాల్ మండలం పోలేపల్లి గ్రామం శ్రీ గాయత్రి పాఠశాలలో విద్యార్థులు ఉపాధ్యాయులై స్వయం పరిపాలన దినోత్సవంను కరస్పాడెంట్ రమేష్‌గౌడ్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉదయం విద్యార్థులు ఉపాధ్యాయులుగా ప్రత్యేకంగా తయారై పాఠశాలకు వచ్చారు. అనంతరంతమ తోటి విద్యార్థులకు పాఠ్యంశాలను బోధించి ఉపాధ్యాయులు తమకు పాఠ్యంశాలు చేప్పేందుకు ఎంత కష్టపడుతున్న విషయంను తెలుసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఉపాధ్యాయులు బహుమతులను అందించారు. విద్యార్థులు శ్రద్దగా చదువుకొని తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావడంతోపాటు మంచి ఉద్యోగాలు పొంది ఉన్నత శిఖరాలకు చేరుకోవాలన్నారు. స్వయం పరిపాలన దినోత్సవంలో జిల్లా విద్యాధికారిగా సిద్దార్థ్, మండల విద్యాధికారిగా మాధురి, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా మణికుమార్‌తోపాటు 27 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రమేష్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం దోహదం




చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న సుధాకర్‌రెడ్డి

**దారూర్, మార్చి 15, ప్రభాతవార్త** వేసవి కాలంలో దాహార్తిని తీర్చడానికి చలివేంద్రం దోహదపడుతుందని వికారాబాద్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ అర్థ సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వికారాబాద్ మున్సిపల్‌లోని ఆలంపల్లి రోడ్డులో ప్రజలకు చల్లని నీరు అందించి వారి దాహార్తి తీర్చాలనే ఉద్దేశంతో సందీప్ మెడికల్ వారి ఆధ్వర్యంలో శివాని చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో యువనాయకులు శ్రీనివాస్ ముదిరాజ్ నిర్వాహకులు సందీప్ ప్రవీణ్ విజయ్ నరేందర్ పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

### రాయికల్ ప్రభుత్వ పాఠశాలలో స్వపరిపాలన వేడుకలు

### 10వ తరగతి విద్యార్థులకు వీడ్కోల్ సమావేశం



రాయికల్ పాఠశాలలో ఉపాధ్యాయులతో ఒక్కరోజు ఉపాధ్యాయులు

**షాద్‌నగర్, మార్చి 15, (ప్రభాతవార్త) :** ఫరూఖ్‌నగర్ మండల పరిధిలో రాయికల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం స్వపరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యబోధనలు చేసి వారి తల్లిదండ్రులను, చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలిగా వైష్ణవి, డీఈఓగా అమూల్య, ఆర్జేడీగా విశాల్‌లు చక్కగా వ్యవహరించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ, ఉపాధ్యాయ బృందం చిన్నారులను అభినందించారు.

**10వ తరగతి విద్యార్థులకు వీడ్కోలు**

అదేవిధంగా మరో రెండు రోజుల్లో 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు వెళుతున్నందున్న వారికి 9వ తరగతి విద్యార్థులు వీడ్కోలు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు జయమ్మ మాట్లాడుతూ... ఇష్టంతో చదివి మంచి మార్కులు సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. మరో రెండు రోజుల్లో పరీక్షలు ప్రారంభమ వుతు న్నాయని పరీక్ష హాలుకు గంట ముందు చేరుకోవాలని, పరీక్ష హాల్లో సమయ స్ఫూర్తితో ఉన్న సమయయాన్ని చక్కగా సద్వినియోగం చేసుకొని భయపడకుండా ధైర్యంగా పరీక్ష రాయాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డీకె అరుణమ్మకి బీజేపీ నేతల శుభాకాంక్షలు

**కొత్తూర్, మార్చి 15, ప్రభాతవార్త :** పార్లమెంట్ ఎన్నికల్లో సందర్భంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా డీకె అరుణమ్మకు ప్రకటించినందుకు బీజేపీ పార్టీ అధిష్టానానికి మహబూబ్‌నగర్ పార్లమెంట్ కో-కన్వీనర్ అమ్దాపూర్ నరసింహగౌడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారతీయ జనతా పార్టీ ఈ యొక్క పార్లమెంట్ టికెట్ అరుణమ్మకి ప్రక టించడం హర్షనీయం వ్యక్తం చేస్తూ అదే విధంగా ఈయొక్క పార్లమెంట్ స్థానాన్ని కొత్తూర మండలం బీజేపీ పార్టీ నాయకులు అందరం నిరంతరం శక్తివంచనతో కృషి చేసి కార్యకర్తలం దరూ అఖండ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపి ఈ యొక్క మహబూబ్‌నగర్ పార్లమెంట్‌ని నరేంద్రమోడీకి బహుమతిగా అందజేస్తామన్నారు.



డీకె అరుణమ్మకు కృతజ్ఞతలు తెలుపుతున్న బీజేపీ నాయకులు

## గురుకుల ఇంటర్ విద్యార్థినులకు వేసవి శిక్షణ శిబిరం



వేసవి శిక్షణ శిబిరంలో పాల్గొన్న విద్యార్థినులు

**మొయినాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** తోల్కట్ట సమీపంలోని చేవెళ్ల తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం విద్యార్థినులకు స్పార్కిల్స్ అనే వేసవి శిక్షణ శిబిరాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి హెచ్‌ఆర్ఆర్ పశ్చిమ ప్రాంతీయ సమన్వయ అధికారి డా. శారద వెంకటేష్, బంట్వారం పాఠశాల ప్రిన్సిపాల్ ఉషారాణి విచ్చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి ముందుగా జ్యోతి ప్రజ్వలనతో వేసవి శిక్షణ శిబిరం ప్రారంభించారు. ఈ నెల 15 నుంచి 29 వరకు ఈ శిక్షణ శిబిరం కొనసాగుతుందని తెలిపారు. ఈ శిబిరంలో లైఫ్ స్కిల్స్, మొబైల్ యాప్స్, ఇంటర్ప్రినియార్టిప్, యంగ్ జర్నలిస్టు అనే నాలుగు రకాల అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తారు. మొత్తం 13 గురుకుల పాఠశాలల విద్యార్థులకు ఈ శిక్షణ శిబిరం ఏర్పాటు చేశారు. ఎనిమిది మంది శిక్షణ సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రాంతీయ సమన్వయ అధికారి డా. శారద వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థినులు అంతా ఈ చక్కటి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. మంచి జీవన నైపుణ్యాలను పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు గురుకుల సంస్థ కార్యదర్శి సీత లక్ష్మికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నకిలీ విత్తనాలతో ధాన్యం పంట నష్టం

### నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వ్యవసాయ శాఖ అధికారులు



నకిలీ వరిధాన్య విత్తనంతో కూలిపోయిన వరి చేను

**యాచారం మార్చి15, ప్రభాతవార్త :** అరగలం కష్టపడి పండించిన రైతుల కు అన్ని కోణాల్లో నష్టమే కొనసాగుతుంది. యాచారం మండల పరిధిలోని వివిధ గ్రామాలలలో రైతులు వరి సాగుపై ఎక్కువ మక్కువ చూపుతూ సాగు చేశారు. వివిధ రకాల నాణ్యమై వంగడాలను కోరుతూ వరి విత్తనాలను వివిధ రకాల ఫెర్టిలైజర్ షాపు నుండి కొనుగోలు చేసి ఎంతో కష్టపడి వరి విత్తనాలను నారు కోసం సాగు చేయగా మొలకేతే దశలోనే సరిగా రాక నష్టం జరిగింది. నాశిరకం విత్తనం మొలకెత్తకపోవడం చలి తీవ్రత తెగులకు తట్టు కోలేక వేసిన దాంట్లో సగభాగమే మొలకెతినత నారొచ్చింది. కొద్దిగా వచ్చిన వరి నారును ఎంతో శ్రమించి రైతులు నాటును పెట్టగా పూర్తిగా తెగుళ్లకు గురై వరి పంట పూర్తిగా నశిస్తున్న తరుణంలో మళ్లీ రైతులు ఫెర్టిలైజర్ షాప్ చుట్టు తిరిగి మందులు తీసుకొచ్చి పిచికారి చేయ గా అందులో సగభాగమే రైతులకు పంట పండే అవకాశం ఏర్పడింది. గతంలో రైతాంగం రైతులు ఒకసారి సామాన్యమైన తన పండించిన వారి దాన్యాన్ని విత్తనాలుగా ఉపయోగించి మెరుగైన పంటలు పండించేవారు నేడు పూర్తిగా ఫెర్టిలైజర్స్ షాపు పైనే ఆధారపడి నాణ్యమైన విత్తనాలకు కొనుగోలు చేసేందుకు కృషి చేయగా ఫెర్టిలైజర్ షాప్ విత్తనాలు అధిక ధరలకు విక్రయించగా నారులో మెలకువ లేకపోవడం సాధారణ తెగులు గురై పూర్తిగా నిశించిపోతున్నాయి. వరి చేను ఫర్టిలైజర్ షాపు వాడు క్రిమి సంహారక మందుల వాడితో కుమ్మక్కై మందులు కొడితేనే పంటలు పండే విధంగా విత్తనాలు పంపించేస్తున్నట్లు పలువురు ఆరోపిస్తున్నారు. వ్యవ సాయ శాఖ అధికారులు నాణ్యమైన విత్తనాల సరఫరా చేయించడంలో పూర్తి విఫలమయ్యారని పలువురు భావిస్తున్నారు. ఫెర్టిలైజర్ షాప్ వాళ్లను తనిఖీ చేయకపోగా చూసి చూడనట్టుగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపిస్తున్నారు. వేల రూపాయలు వేచించి నారు పోయేగా పంట రాకపో వడంతో తీవ్ర నష్టపోయిన రైతులను ఆదుకునేదేరని వారిపై చర్యలు తీసుకొనేదేలాని నష్టపోయిన రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాణ్యమైన విత్తనాలకు ఎంత ఖరీదైన సరే చెల్లించేందుకు రైతులు ముందున్న ఫెర్టిలైజర్ షాప్ వారు క్రిమిసంక మందుల వాడితో కుమ్మక్క య్యే ఇలాంటి విత్తనాలు పంపిణీ చేస్తున్నారని ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నకిలీ వరి దాన్యం విత్తనాల వల నష్టపోయిన రైతులను గుర్తించి సంబంధించిన విత్తనాల పంపిణీ వారిపై చర్యలు తీసుకోవాలని వివిధ రైతు సంఘాల వారు డిమాండ్ చేస్తున్నారు.

### విద్యుత్ షాక్‌తో రైతు మృతి

**ధారూర్ మార్చి15, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌కుగురై రైతు మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని నాగారం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన మదులపల్లి ప్రేమ్‌కుమార్(35) వ్యవసాయం చేసు కుంటూ జీవనం సాగిస్తు న్నాడు. ఎప్పటిలాగే వాగులోంచి తన వరి పైరుకు నీరు పెట్టడానికి వెళ్లాడు. మోటారు ఆన్ కాకపోవడంతో ఆటోమెటిక్ వేసి మోటర్ సరిచేస్తుండగా ఒక్కసారిగా అర్తువచ్చి విద్యుత్ ఘాతానికి గురై అక్కడే నీళ్లలో పడిపోయాడు. గమనించిన స్థానికులు కుటుంబసభ్యులకు సమాచారం ఇచ్చా రు. వెంటనే చేరుకున్న కుటుంబసభ్యులు చికిత్స నిమిత్తం వికారాబాద్ ఆసు పత్రి కి తరలించారు. వైద్యులు చికిత్స చేస్తుండగా మృతి చెందాడు. ఈ మేరకు తండ్రి లక్ష్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై వేణు గోపాల్‌గౌడ్ తెలిపారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద మండల బిఎస్పీ అధ్యక్షుడు కాశీవిశ్వనాథ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్సీరాం జయంతి దృశ్యం

## బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా పని చేయాలి

### మొయినాబాద్ బిఎస్పీ అధ్యక్షుడు కాశీవిశ్వనాథ్

**మొయినాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** బహుజనులకు రాజ్యాధికారమే లక్ష్యంగా అందరం పని చేయాలని మొయినాబాద్ మండల బిఎస్పీ అధ్యక్షుడు కాశీవిశ్వనాథ్ పిలుపునిచ్చారు. అందుకు బహుజన్ సమాజ్ పార్టీ (బిఎస్పీ) వ్యవస్థాపకుడు కాన్సీరాం చూపిన మార్గంలో పయనించాలని అన్నారు. మొయినాబాద్ మండల చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహం వద్ద కాశీవిశ్వనాథ్ ఆధ్వర్యంలో కాన్సీరాం 90వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కాశీవిశ్వనాథ్ మాట్లాడుతూ దేశంలోనే అతి పెద్ద రాష్ట్రమైన ఉత్తర్ ప్రదేశ్‌కు ఒక బహుజన మహిళను ముఖ్యమంత్రిగా చేసిన ఘనత కాన్సీరాంకే దక్కుతుందని అన్నారు. కాన్సీరాం ఆశయ సాధనకు బహుజనులు అంతా ఏకం కావాలని, రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కాన్సీరాం స్ఫూర్తితోనే తెలంగాణ రాష్ట్రంలో డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బిఎస్పీని నడిపిస్తున్నారని అన్నారు. మండల ఉపాధ్యక్షుడు ఎల్గని శ్రీకాంత్‌గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి షాబాద్ నాగరాజు, ఆర్య, శాంతికుమార్, మధు తదితరులు పాల్గొన్నారు.

## కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 15, ప్రభాత వార్త:** పేద ప్రజల సంక్షేమం కొరకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే మల్లారెడ్డి అన్నారు. పోచారం మున్సిపల్ కార్యాలయం వద్ద శుక్రవారం యంనంపేట్, అన్నోజిగూడ, ఇస్మాయిల్ ఖాన్‌గూడ, రాజీవ్ గృహకల్ప కాలనీకి చెందిన దాదాపు 17 మంది లబ్దిదారులకు కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కమిషనర్ పి. వేమన రెడ్డి, కౌన్సిలర్లు జి. మహేశ్ కురుమ, సింగిరెడ్డి సాయిరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు దాసరి శంకర్, మున్సిపల్ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి శేఖర్ ముదిరాజ్, నాయకులు నర్రి కాశయ్య, సామల బుచ్చిరెడ్డి, బి. జగన్‌మోహన్ రెడ్డి, మోటుపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ



గర్భిణీలకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్న లక్ష్మణ్

**ఘట్‌కేసర్ రూరల్, మార్చి 15, ప్రభాత వార్త:** మాతా శిశు సంరక్షణ కోసం న్యూట్రీషన్ కిట్లను బీజేపీ రాజ్యసభ సభ్యుడు డాక్టర్ లక్ష్మణ్ పంపిణీ చేశారు. పోచారం మున్సిపల్ అన్నోజిగూడలోని బస్తీ దావఖాన ఆయుష్మాన్ భారత్ సెంటర్‌లో గర్భిణీలు, బాలింతలకు శుక్రవారం ఓఎన్‌జీసీ ఆధ్వర్యంలో న్యూట్రిషన్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా రాజ్యసభ సభ్యుడు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతల ఆరోగ్య పరిరక్షణకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో గర్భిణీలు, బాలింతలు రక్తహీనతతోపాటు షోషకాహారలోపంతో బాధపడకూడదని ప్రభుత్వం బస్తీ దవాఖానల్లో న్యూట్రిషన్ కిట్లను అందజేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేత ఎంపీపీ వై. సుదర్శన్ రెడ్డితో పాటు పోచారం మున్సిపల్ కమిషనర్ పి. వేమన రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యానాయక్, కౌన్సిలర్లు గొంగళ్ల మహేశ్ కురుమ, మెట్టు బాల్‌రెడ్డి, బీజేపీ నాయకులు నానావత్ బిక్కునాథ్ నాయక్, తౌర్య నాయక్, బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు సురేశ్ నాయక్, మండల బీజేపీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదు, ఇజిఎస్ పనులపై అవగాహన




ఓటరు నమోదు, ఇజిఎస్ పనుల నిర్వహనపై అవగాహన కార్యక్రమంలో ఉద్యోగులతో సమావేశమైన అధికారులు

**కందుకూరు, మార్చి 15, ప్రభాతవార్త:** 18 సంవత్సరాల నిండిన ప్రతి యువత ఓటరుగా నమోదు అయ్యేలా అవగాహన కల్పించాలని జాబ్‌కార్డు కలిగ్గిఉన్న వారందరికి యంజిఎన్‌అర్ఇజిఎస్ ద్వారా పనులు కల్పించాలని కందుకూరు తహసీల్దార్ గోపాల్, యంపిడిఓ సరిత లు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ సమావేశ ప్రాంఘనంలో పంచాయతీ కార్యదర్శులు, యంజిఎన్‌అర్ఇజిఎస్ సిబ్బంది, ఐకెపి సిబ్బంది తో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతు వేసవికాలం ప్రారంబమైందని ప్రజలకు ఉపాది అవకాశాలు లేకుండా పోతన్నందున ప్రభుత్వం అమలు చేస్తున్న యంజిఎన్‌అర్ఇజిఎస్ పనులు ముందే నిర్దేశించుకున్న ప్రణాళికల ప్రకారం అమలు చేస్తు కూలీలకు పని వసతి చూపించాలన్నారు. కూలీలు పనిచేసే ప్రాంతంలో తాగునీటి వసతి ఏర్పాటు చేయాలని అదేవిదంగా సేదతీరడానికి నీడసదుపాయం కల్పించాలన్నారు. గ్రామాలలో నీటిఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని, గ్రామాలలో ఇంటి పన్నులను 100 శాతం వసూలు చేయాలని అదేశించారు. ప్రభుత్వాలు శాఖల వారిగా నిర్దేశించిన పనులను సమర్థవంతంగా అమలు చేస్తు ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపిఓ రవీందర్‌రెడ్డి, సిబ్బంది, తోపాటు పంచాయతీ కార్యదర్శులు, ఐకెపి సిబ్బంది పాల్గోన్నారు.